News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :88 | ఖమ్మం | గురువారం, మే 15, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రామప్ప శిల్పాలే.. ప్రాణం పోసుకొనేనా..

- అపురూప శిల్పాల చెంత అందమైన భామలు
- ఓరుగల్లులో ప్రపంచ సుందరి పోటీదారుల సందడి
- సంప్రదాయ వస్త్రధారణతో ఆలయాల సందర్శన



కాకతీయ శిల్పకళను చూస్తూ.. ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదిస్తూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఆసక్తిగా గమనిస్తూ ప్రపంచ సుందరి పోటీదారులు సందడి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెయ్యేళ్ల చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉన్న వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్, రామప్ప దేవాలయాలను సందర్శించారు. ఆ రాతి కట్టడాలను తాకుతూ అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న 72వ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న లాటిన్ అమెరికా దేశాలకు చెందిన 22 మంది సుందరీమణులు బుధవారం వరంగల్ నగరంలో పర్యటించగా ఐరోపా ఖండంలోని 35 దేశాలకు చెందిన అందగత్తెలు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 'హలో తెలంగాణ.. అందరూ బాగున్నారా' అంటూ పలకరించారు.

**సంప్రదాయ చీరకట్టులో వచ్చి.. బతుకమ్మలతో ఆడిపాడి**

హైదరాబాద్ నుంచి పర్యాటక శాఖకు చెందిన ప్రత్యేక బస్సుల్లో బుధవారం సాయంత్రం 4.42 గంటలకు హనుమకొండకు చేరుకున్న అందాలభామలకు మెడలో పూలమాల వేసి వారిపై పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. బతుకమ్మలు, సన్నాయి వాయిద్యాలతో ఆహ్వానించారు. సుందరీమణులు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం భారతీయ కట్టూబొట్టుతో వేయిస్తంభాల గుడిని సందర్శించారు. ఆలయ చరిత్రను అక్కడి గోడలపై ఉన్న శాసనాల ద్వారా గైడ్‌లు

వివరాలు 2లో..



## ఎలా కట్టకూడదో చెప్పేదే..
# కాళేశ్వరం



- రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకైనా నీరు ఇవ్వలేదు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఎస్సెల్బీసీలో ఎనిమిది మంది బలి
- నీళ్లు, నిధులు, నియామకాల భావోద్వేగాన్ని కొందరు రాజకీయాలకు వాడుకొన్నారు
- ఇంజినీర్లు, జేఈవోలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

## గాజాలో దారుణం
### వైమానిక దాడిలో 48 మంది పౌరుల మృతి

- ఉత్తర గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, భారీ ప్రాణ నష్టం
- మృతుల్లో 22 మంది చిన్నారులు
- గాజాలో యుద్ధం ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టీకరణ

వివరాలు 2లో..



## మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దుల్లో పులి భయం..
### నాలుగు రోజుల్లో ఐదుగురిని చంపిన పెద్దపులి



- మహారాష్ట్రలో ఐదుగురిని చంపిన పులి
- మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దులో పులి దాడులతో తీవ్ర భయాందోళన
- తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజల్లోనూ ఆందోళన
- తునికాకు సేకరణపై ప్రభావిత ప్రాంతాల్లో తాత్కాలిక నిషేధం

వివరాలు 2లో..

## నేటి నుంచి సరస్వతి పుష్కరాలు

- వేకువ జామున 5.44 గంటలకు కాళేశ్వరంలో లాంఛనంగా ప్రారంభం
- సాయంత్రం పుష్కర స్నానాలు ఆచరించనున్న సీఎం దంపతులు
- త్రివేణి సంగమం వద్ద ఏర్పాటుచేసిన జ్ఞాన జ్యోతి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో గురువారం నుంచి సరస్వతి నది పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి

వివరాలు 2లో..

## కర్రెగుట్టలో 31 మంది మావోయిస్టుల హతం

- వెల్లడించిన సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం
- సుమారు 21 రోజుల పాటు సాగిన కర్రెగుట్ట ఆపరేషన్
- కీలక ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మృతి



తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలేలా చేశాయి. ఉసురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా చేపట్టిన ఆపరేషన్‌లో మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించినట్లు సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం ప్రకటించారు. ఈ ఆపరేషన్‌కు

వివరాలు 2లో..

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్...
### శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ

వివరాలు 2లో..



## కల్నల్ సోఫియా ఖురేషీపై బీజేపీ మంత్రి వ్యాఖ్యలు... షర్మిల ఫైర్



- ఆపరేషన్ సిందూర్ తో ఎంతో ఫేమస్ అయిన కల్నల్ సోఫియా ఖురేషీ
- సోఫియా ఖురేషీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షా
- ఇవి ఆయన నోరు జారిన మాటలు కావన్న షర్మిల
- బీజేపీ మనస్తత్వంలో పేరుకుపోయిన కుళ్లుకు నిదర్శనమని విమర్శలు

వివరాలు 2లో..

## ముద్దచర్మ వ్యాధి నియంత్రణకు టీకా



- 'బయోలంపీ వ్యాక్సిన్'ను అభివృద్ధి చేసిన భారత్ బయోటెక్ అనుబంధ సంస్థ బయోవెట్
- ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- ప్రపంచంలోనే తొలి దివా మార్కర్ వ్యాక్సిన్

పాల ఉత్పత్తిని దెబ్బతీస్తూ.. పాడిపశువుల పాలిట మహమ్మారిగా తయారైన ముద్దచర్మ వ్యాధి (లంపీస్కిన్ డిసీజ్ -ఎల్ఎస్‌డీ) నియంత్రణకు టీకా అందుబాటులోకి వచ్చింది. భారత్ బయోటెక్ అనుబంధ సంస్థ బయోవెట్ తయారు చేసిన ఈ టీకాను బుధవారం విజయవాడలో జరిగిన పశుసంవర్ధక రంగ ఏఐ టెక్ 2.0 సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. లంపీస్కిన్ వ్యాధి

వివరాలు 2లో..

## ఆ ఘనత తనదేనని చెప్పుకోవడానికి రేవంత్ రెడ్డి తంటాలు పడుతున్నారు

- బీఆర్ఎస్ ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లకు నియామక పత్రాలిచ్చి తమ ఘనతగా సీఎం చెబుతున్నారని విమర్శ
- కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం, ఆయకట్టుపై సీఎం పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని విమర్శ
- కాంగ్రెస్ పాలనలో సాగునీటి రంగం నిర్లక్ష్యానికి గురైందని విమర్శ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లకు ప్రస్తుత ప్రభుత్వం

వివరాలు 2లో..

## ఈతకు వెళ్లి చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు..
# కడప జిల్లాలో తీవ్ర విషాదం

- బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లెలో ఘోరం
- వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన బాలురు
- నలుగురి మృతదేహాలను వెలికి తీసిన గజ ఈతగాళ్లు
- మరో మృతదేహం కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు



వివరాలు 2లో..

# ఎలా కట్టకూడదో చెప్పేదే.. కాళేశ్వరం

'రాష్ట్రంలో నీళ్లు పారలేదు కానీ నిధులన్నీ ఒకే కుటుంబానికి పారాయి. నీళ్లు, నిధులు, నియామకాలు అనే భావోద్వేగాన్ని కొంత మంది రాజకీయాలకు వాడుకొన్నారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధిపొందాయి' అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా నీటిపారుదల శాఖకు ప్రాధాన్యం ఇచ్చారు. భాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీలకు నెహ్రూ పునాది వేశారు. ఆ ప్రాజెక్టులు వందేళ్లైనా చెక్కు చెదరలేదు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలింది. ఇలాంటి పరిస్థితి ప్రపంచంలో ఎక్కడా లేదు' అని అన్నారు. నీటిపారుదల శాఖలో కొత్తగా నియమితులైన 244 మంది ఏఈలకు, 199 మంది జేటీవోలకు బుధవారమిక్కడ జలసౌధలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. కొత్తగా నీటిపారుదల శాఖలో చేరి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్నారంటూ నియామక పత్రాలు అందుకున్న వారికి అభినందనలు తెలియజేశారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లను చూసి ప్రాజెక్టులు ఎలా నిర్మించాలో తెలుసుకోవాలని, కాళేశ్వరం చూసి ఎలా కట్టకూడదో నేర్చుకోవాలని సీఎం ఉద్బోధించారు.

**ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?**

"రూ.రెండు లక్షల కోట్లు ఖర్చు పెట్టినా ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన తెలంగాణ ప్రాజెక్టులు పూర్తి కాలేదు... ఎందుకని? ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? మేధావులు, ఉద్యోగులు ఈ విషయమై ఆలోచించాలి. ప్రాజెక్టులు పూర్తి చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం పని చేస్తోంది. అందుకే నీటిపారుదల శాఖలో ఖాళీలను భర్తీ చేస్తున్నాం. ఈ 15 నెలల కాలంలో నీటిపారుదల శాఖలోనే 1,161 ఖాళీలను నింపాం.

కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చు రూ.1.45 లక్షల కోట్లు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించిన కోయిల్‌సాగర్, భీమా, కల్వకుర్తి ప్రాజెక్టుల విషయంలో పాలకుల నిర్లక్ష్యంతో అన్యాయం జరిగింది. సమ్మక్కసాగర్, ప్రాణహిత ప్రాజెక్టులు ప్రారంభమయినా తెలంగాణ వచ్చాక ఏదీ పూర్తికాలేదు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడానికే ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఈ శాఖను అప్పగించాం. కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చు రూ.1.45 లక్షల కోట్లు. గత ప్రభుత్వ హయాంలో రూ.1.02 లక్షల కోట్ల బిల్లులు ఇచ్చారు. నేను సీఎం అయ్యే నాటికి రూ.10 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల బిల్లులు బకాయి ఉన్నాయి. కానీ 50 వేల ఎకరాల ఆయకట్టుకు కూడా సాగునీరు అందలేదు.

**నాడు పెద్ద సారు చెప్పినట్లు బ్యారేజీలు కట్టేశారు**

పూరిగుడిసె కట్టినా పునాది తవ్వి మట్టి ఎలా ఉందో చూస్తారు. కాళేశ్వరం బ్యారేజీల్లో కనీసం మట్టి పరీక్షలు చేయలేదు. పెద్ద సారు హెలికాప్టర్‌లో తిరుగుతూ పై నుంచి అక్కడ కట్టు... ఇక్కడ కట్టు అంటే అలాగే బ్యారేజీలు కట్టేశారు. తానే ఇంజినీరును, తానే డిజైనర్‌ను అన్నట్లుగా వ్యవహరించారు. మట్టి పరీక్షలు కూడా చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది. ఇంజినీరింగ్ పనులను ఇంజినీర్లను చేయనీయాలి. అలా కాకుండా వారి పనిలో చొరబడితే ఏమవుతుందో తెలియడానికి కేసీఆరే నిలువెత్తు ఉదాహరణ. ప్రజాప్రతినిధులు ఎవరూ అలా చేయొద్దు. అందరిపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్, ఎన్డీఎస్ఏలు చెప్పాయి

# కల్నల్ సోఫియా ఖురేషీపై బీజేపీ మంత్రి వ్యాఖ్యలు... షర్మిల ఫైర్

ఆపరేషన్ సిందూర్ లో ఎంతో కీలకంగా వ్యవహరించిన కల్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశించి మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత కున్వర్ విజయ్ షా చేసిన మతపరమైన, లైంగిక వివక్షాపూరిత వ్యాఖ్యలు అత్యంత అవమానకరమని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు కేవలం ఆయన నోరు జారిన మాటలు కావని, బీజేపీ మనస్తత్వంలో పేరుకుపోయిన కుళ్లుకు ఇది స్పష్టమైన నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు.

ఓ మహిళా ఆర్మీ అధికారిణిపై బీజేపీ మంత్రి చేసిన వ్యాఖ్యలు సమాజంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో వైఎస్ షర్మిల స్పందించారు. "మంత్రి కున్వర్ విజయ్ షా, కల్నల్ సోఫియా ఖురేషీపై చేసిన మతతత్వ, లైంగిక వివక్షాపూరిత దాడి కేవలం మాటల్లో పొరపాటు కాదు. ఇది బీజేపీ మనస్తత్వంలోని కుళ్లును ప్రతిబింబిస్తుంది. ఆయన వ్యాఖ్యలకు మద్దతుగా చప్పట్లు కొట్టిన వారు ఈ విషయాన్ని మరింత ధృవపరిచారు" అని షర్మిల పేర్కొన్నారు. "మోదీ అండ్ కో గొప్పగా చెప్పుకునే 'కొత్త భారతదేశం' ఇదేనా? గౌరవనీయులైన మహిళా అధికారులను ఇంత నీచమైన మతోన్మాదంతో అవమానించడమేనా నవభారతం?" అని షర్మిల తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఇది విడిగా జరిగిన సంఘటన కాదని, బీజేపీ మౌలిక సిద్ధాంతమే మతపరమైన ధృవీకరణపై ఆధారపడి ఉందని షర్మిల ఆరోపించారు. "దేశభక్తి ముసుగులో విద్వేషాన్ని దాచిపెట్టి, మతతత్వ రాజకీయాలు చేయడం బీజేపీకి అలవాటుగా మారింది. కేవలం ఎన్నికల లబ్ధి కోసం భారతీయుల మధ్య విభజన రేఖలు గీస్తూ, మన సమాజపు సున్నితమైన నిర్మాణాన్ని అస్థిరపరుస్తున్నారు" అని ఆమె విమర్శించారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, మహిళలను అగౌరవపరుస్తూ, ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు తెస్తున్న ఇటువంటి వారిని భారతదేశం తిరస్కరించాల్సిన సమయం ఆసన్నమైందని షర్మిల వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలను కాలరాస్తూ, విద్వేషాన్ని వ్యాప్తి చేసే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# ముద్దచర్మ వ్యాధి నియంత్రణకు టీకా

- మొదటి పేజి తరువాయి

నియంత్రణకు టీకాను ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా బయోవెట్ సంస్థ రూపొందించడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ఈ టీకా ఎంతో దోహదపడుతుందని ప్రశంసించారు. భారత్ బయోటెక్ సీడీఓ డాక్టర్ రేచస్ ఎల్లను సీఎం చంద్రబాబు అభినందించారు.

**అత్యంత సురక్షిత టీకా**

బయోవెట్ ఆధ్వర్యంలో రూపొందించిన బయో లంపీ వ్యాక్సిన్ ప్రపంచంలోనే తొలి.. అత్యంత సురక్షితమైన దివా – మార్కర్ వ్యాక్సిన్ అని సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. లంపీ స్కిన్ నిర్ధారణ, నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. హిస్సార్‌లోని ఐసీఏఆర్– ఎన్ఆర్‌సీ (నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఈక్విన్స్) అందించిన ఎల్ఎస్‌డీ వైరస్/ రాంచీ/ 2019 వ్యాక్సిన్ స్ట్రెయిన్‌తో బయోవెట్ సంస్థ దీన్ని అభివృద్ధి చేసినట్లు వివరించారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీఓ) ఆమోదం లభించినట్లు పేర్కొన్నారు. టీకాల కోసం విదేశాలపై ఆధారపడకుండా మన వ్యాక్సిన్ మన దేశంలోనే అభివృద్ధి చేయాలనే బయోటెక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, బయోవెట్ వ్యవస్థాపకుడు కృష్ణ ఎల్ల ఆలోచనల నుంచి టీకా రూపొందించినట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు.

**లంపీస్కిన్‌తో ఏడాదిలో రూ.20,040 కోట్ల నష్టం**

లంపీ స్కిన్ వ్యాధి 2019లో దేశంలో ప్రవేశించింది. 2022–23లో తీవ్రంగా వ్యాప్తి చెందడంతో సుమారు 2 లక్షల పశువులు మృతి చెందాయి. పశుసంవర్ధక రంగానికి రూ.20,040 కోట్ల నష్టం వాటిల్లింది.

లంపీ వ్యాధి సోకిన ఆవులు, పశువుల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చర్మంపై గడ్డలు ఏర్పడతాయి. దోమలు, పురుగులు వాటిని కుట్టినప్పుడు తీవ్ర రక్తస్రావమవుతుంది.

పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. ఎదకు రావు. పునరుత్పాదక సామర్థ్యం తగ్గిపోతుంది. శ్వాస, లాలాజల స్రావాలు మరింత ఎక్కువై.. పశువుల మరణానికి దారితీస్తుంది.

**ఏటా 50 కోట్ల డోసులు**

దేశంలో సగటున 30 కోట్ల డోసులు అవసరం. బయోవెట్ సంస్థ ఏడాదికి 50 కోట్ల డోసులు ఉత్పత్తి చేయనుంది. మూడు నెలల కంటే ఎక్కువ వయసున్న ఆవులు, గేదెలకు ఏడాదికి ఒక డోసు ఇవ్వాలి. మూడేళ్లపాటు వరుసగా టీకా ఇస్తే.. యూరోపియన్ దేశాల్లో లంపీ వ్యాధి నియంత్రణ అయిందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో బయోవెట్ సీఈఓ శ్రీనాథ్, వైస్ ప్రెసిడెంట్ (కమర్షియల్) బాలాజీరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు కిలారి, హెచ్ఆర్ హెడ్ అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టలో 31 మంది మావోయిస్టుల హతం

- మొదటి పేజి తరువాయి

సంబంధించిన వివరాలను బుధవారం బీజాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు వెల్లడించారు. సుమారు 21 రోజుల పాటు సాగిన ఈ కీలక ఆపరేషన్‌లో మృతి చెందిన 31 మంది మావోయిస్టులలో 16 మంది మహిళలు ఉన్నారని అధికారులు తెలిపారు. హతమైన మావోయిస్టులపై ప్రభుత్వం గతంలో మొత్తం రూ.1.72 కోట్ల రివార్డును ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ ఎదురుకాల్పులు, ఆపరేషన్ క్రమంలో 18 మంది భద్రతా సిబ్బంది గాయపడినట్లు వెల్లడించారు. మరణించిన మావోయిస్టులలో ఇప్పటివరకు 20 మందిని గుర్తించామని, మరో 11 మందిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలం నుంచి 35 అత్యాధునిక ఆయుధాలను కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 21వ తేదీన ప్రారంభమైన కర్రెగుట్ట ఆపరేషన్ మే 11వ తేదీ వరకు కొనసాగిందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం 174 మంది కరడుగట్టిన మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## ఆ ఘనత తనదేనని చెప్పుకోవడానికి రేవంత్ రెడ్డి తంటాలు పడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

నియామక పత్రాలు అందిస్తూ, ఆ ఘనతను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగాలు పొందుతున్న యువతలో ఉత్సాహం నింపాల్సింది పోయి, హెచ్చరికలు జారీ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయం, దాని ద్వారా అందిన సాగునీటి లభ్యతపై సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. "ఒకసారి లక్షా 50 వేల కోట్లు, మరోసారి లక్ష కోట్లు ఖర్చు అంటారు. ఒకసారి ఒక్క గుంటకు నీళ్లు ఇవ్వలేదంటారు, ఇంకోసారి 50 వేల ఎకరాలకే నీళ్లిచ్చామంటారు. అసెంబ్లీ సాక్షిగా మీరే విడుదల చేసిన శ్వేతపత్రంలో కాళేశ్వరం ద్వారా 20 లక్షల ఎకరాలకు (కొత్త, స్థిరీకరణ) సాగునీరు అందించినట్లు ప్రకటించి, ఇప్పుడు మళ్లీ తప్పుడు లెక్కలు చెబుతున్నారు" అని విమర్శించారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు 99 శాతం సురక్షితంగా ఉందని, కేవలం ఒక శాతం మాత్రమే మరమ్మతులకు గురైందని స్పష్టంగా ఉన్నప్పటికీ, ప్రాజెక్టు మొత్తం కుప్పకూలిపోయిందంటూ సీఎం అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. "అధికారులను ఉరితీయాలని విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ నివేదికలు చెబుతాయా? ఇది ప్రజాస్వామ్యమా లేక రేవంత్ రాచరికమా?" అని ప్రశ్నించారు.

# నేటి నుంచి సరస్వతి పుష్కరాలు

- మొదటి పేజి తరువాయి

సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు వస్తున్నాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా... గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు.

**సరస్వతి నవరత్న మాల హారతి**

ప్రతిరోజూ సరస్వతి ఘాట్‌లో సాయంత్రం 6.45 నుంచి 7.35 గంటల వరకు సరస్వతి నవరత్న మాల హారతి ఉంటుంది. దీంతోపాటు కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. భక్తులు రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలికంగా టెంట్ సిటీని నిర్మించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఘాట్ల నిర్మాణం, రహదారి మరమ్మతులు, పార్కింగ్ తదితర ఏర్పాట్లన్నీ పూర్తిచేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసింది. ప్రతిరోజు సగటున లక్షన్నర మంది వస్తారని దేవాదాయశాఖ అంచనా వేసింది.

పుష్కరాల నేపథ్యంలో నదీ జలాలు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) అధికారుల్ని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. సరస్వతి నది పుష్కరాల పోస్టర్‌ను పీసీబీ అధికారులతో కలిసి బుధవారం హైదరాబాద్‌లో మంత్రి ఆవిష్కరించారు.

**సరస్వతిదేవి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి**

గురువారం సాయంత్రం 4.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు కాళేశ్వరం చేరుకోనున్నారు. పుష్కర స్నానం ఆచరించి, శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి వార్లను దర్శించుకుంటారు. అనంతరం సరస్వతి నదికి ఇచ్చే ప్రత్యేక హారతిలో పాల్గొంటారు. అక్కడే ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని ప్రారంభిస్తారు. కాళేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న పుష్కరాల్లో పాల్గొంటున్న తొలి సీఎం రేవంత్‌రెడ్డే కావడం విశేషం. గతంలో ఇక్కడ గోదావరి, ప్రాణహిత, సరస్వతి పుష్కరాలు నిర్వహించినా ఉమ్మడి, తెలంగాణ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ పాల్గొనలేదు.

## రామప్ప శిల్పాలే.. ప్రాణం పోసుకొనేనా..

- మొదటి పేజి తరువాయి

అతిథులకు వివరించారు. ఒక్కొక్కరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇత్తడి పళ్లెంలో కాళ్లు కడుక్కొని ఆలయంలోకి అడుగు పెట్టారు. ఆలయంలోని స్తంభాలు, శిల్పాలతో సెల్ఫీలు తీసుకున్నారు. అనంతరం రుద్రేశ్వరుడిని దర్శించుకోగా అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. అక్కడి నుంచి ఖిలా వరంగల్‌కు చేరుకున్నారు. ఉమ్మడి వరంగల్‌లో ప్రఖ్యాతి గాంచిన చపాటా మిర్చి, పసుపు, ఓరుగల్లు దరీస్, రంగశాయిపేట షీల్డ్‌ల స్టాళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. అక్కడికి చేరుకున్న అందగత్తెలకు అధికారులు చపాటా మిర్చి, పసుపుకొమ్ములను ఇస్తూ స్వాగతం పలికారు. ఖిలా వరంగల్‌లో ప్రతి రాయి, శిల్పాల విశేషాలను గైడ్‌లను అడుగుతూ చరిత్ర తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్రపతి అవార్డు గ్రహీత పెండ్యాల లక్ష్మీప్రియ, నటరాజ రామకృష్ణ బృందాలు చేసిన రుద్రమదేవి, పేరిణి శివతాండవం నృత్యాలు ఆహూతులను అలరించాయి. అనంతరం 'ఓరుగల్లు ఆతిథ్యం మరిచిపోలేనిది. మేం చూసిన నృత్యాలు ఇక్కడి చరిత్రను తెలియజేస్తున్నాయి. ఈ చల్లటి సాయంత్రం వేళ మీరిచ్చిన అనుభూతి మాకు ఎప్పటికీ గుర్తుంటుంది. తెలంగాణను ప్రేమిస్తున్నాం. తెలంగాణ, జరూర్ ఆనా" అని అర్జెంటినా, పనామా, అమెరికా, కెనడాలకు చెందిన పోటీదారులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి సురేఖ, ఎంపీ కావ్య అతిథులకు షీల్డ్‌లు, ఓరుగల్లు దరీస్‌ను బహుమతులుగా అందజేశారు. అనంతరం అక్కడి నుంచి హరిత హోటల్‌కు చేరుకొని విందు ఆరగించి హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు.

**సూక్ష్మరంధ్రాల్లోంచి దారాలు తీసి.. సప్తస్వరాలు మీటి**

యునెస్కో గుర్తింపు పొందిన రామప్పను సందర్శించి సుందరీమణులు మంత్రముగ్ధులయ్యారు. గుడిలో నాట్యమాడే శిల్పాలను ఆసక్తిగా చూశారు. సాయంత్రం 5.41 గంటలకు ఆలయం దక్షిణ ద్వారానికి చేరుకున్న అందగత్తెలకు ఆదివాసీ కొమ్ము నృత్యంతో స్వాగతం పలికారు. ఆలయ చరిత్రను, శిల్పాల గురించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గైడ్‌లు వివరించారు. స్తంభాలపై చెక్కిన సూక్ష్మరంధ్రాల్లోంచి దారాన్ని తీసి అతిథులు అప్పట్లోని శిల్పకళా సాంకేతిక నైపుణ్యానికి ఫిదా అయ్యారు. సప్త స్వరాలను పలికే రాతి స్తంభాలను మీటి రాగాలు విన్నారు. ఇంటాక్ సభ్యులు పాండురంగారావు నీటిలో తేలియాడే ఇటుకల చరిత్రను సుందరీమణులకు వివరించారు. అనంతరం సంప్రదాయ దుస్తులైన కళంకారి డిజైన్లతో ఉన్న లంగాఓణిలను ధరించి, కొప్పున మల్లెలు పెట్టి రామలింగేశ్వరుడిని దర్శించుకున్నారు.

# మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దుల్లో పులి భయం..

:మహారాష్ట్ర–తెలంగాణ సరిహద్దు ప్రాంతాలు పులి భయంతో వణికిపో తున్నాయి. ఓ పెద్ద పులి మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో కేవలం నాలుగు రోజుల వ్యవధిలో ఐదుగురిని బలితీసుకోవడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ జిల్లా తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు ఆనుకుని ఉండటంతో, ఆ పులి తమ ప్రాంతంలోని అడవుల్లోకి ప్రవేశిస్తుందేమోనని అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సోమవారం నాడు మూల్ తాలూకాలోని బదురానా గ్రామానికి చెందిన భూమికా బెండేర్ (28) అనే మహిళ పులి దాడిలో మరణించడం ఈ భయాలను మరింత తీవ్రతరం చేసింది. తన భర్త, కుటుంబ సభ్యులతో కలిసి అటవీ ఫలసాయమైన తునికాకు సేకరణకు వెళ్లినప్పుడు ఈ ఘోరం జరిగింది.

ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, వారు ఆకు సేకరిస్తుండగా పులి అకస్మాత్తుగా దాడి చేసింది. తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, భూమికా పులి పంజాకు చిక్కి ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మూల్ పట్టణానికి తరలించారు. ఈ పులి సాగిస్తున్న మారణకాండ మే 10వ తేదీన ప్రారంభమైంది. మెండమాలా గ్రామానికి చెందిన కాంత చౌదరి (65), శుభాంగి చౌదరి (28), రేఖాషిండే (51) అనే ముగ్గురు కూలీలు తునికాకు సేకరణకు వెళ్లి, చర్గావ్ అటవీ ప్రాంతంలోని ఓ చెరువు సమీపంలో విగతజీవులుగా కన్పించారు. ఆ మరుసటి రోజే, నాగోడా గ్రామానికి చెందిన విమలా షిండే (64) మరో దాడిలో పులికి బలయ్యారు. ఈ వరుస ఘటనలతో చంద్రపూర్, బల్లార్షా జిల్లాలతో పాటు తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాసులు కూడా తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

**అటవీశాఖ చర్యలు**

ఈ దాడుల నేపథ్యంలో మహారాష్ట్ర అటవీశాఖ అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణను తాత్కాలికంగా నిషేధించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం అవసరమని భావించినప్పటికీ, ఇది అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవించే గిరిజనుల సీజనల్ ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పులిని గుర్తించి, బంధించే వరకు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని అధికారులు స్థానికులకు విజ్ఞప్తి చేశారు. పులి జాడ కనిపెట్టేందుకు అదనపు సిబ్బందిని మోహరించి, గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఆవాసం కోల్పోవడం లేదా గాయపడటం వల్ల పులి ఈ విధంగా దూకుడుగా ప్రవర్తిస్తుండవచ్చని వన్యప్రాణి నిపుణులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ దాడుల ఘటన అటవీ సరిహద్దు గ్రామాల్లో మానవ–వన్యప్రాణి సంఘర్షణ సమస్యను మరోసారి తెరపైకి తెచ్చింది. అటవీ ఉత్పత్తులపై ఆధారపడే గిరిజన కార్మికులకు మెరుగైన రక్షణ కల్పించాలని, పర్యవేక్షణను పటిష్టం చేయాలని, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## గాజాలో దారుణం వైమానిక దాడిలో 48 మంది పౌరుల మృతి

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరి స్థితులు కొనసా గుతు న్నాయి. ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరి ల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్–అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం.

మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.

**ఈతకు వెళ్లి చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు..**

## కడప జిల్లాలో తీవ్ర విషాదం

వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుందీ విషాదం.

ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి. దీంతో వెంటనే అధికారులకు సమాచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

**ఓ బాలుడి ఏడుపు మరో బాలుడిని కాపాడింది..**

చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమధ్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఏడుస్తున్న ఆ బాలుడిని తీసుకుని మరొక బాలుడు వెనుతిరిగారు. దీంతో వారిద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం. నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), మే 14,** ,భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ కు పైలట్ ప్రాజెక్టుగా సుజాతానగర్ మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సుజాతానగర్ మండలంలోని సర్వరం, కోయగూడెం గ్రామాల్లో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు.మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు పూర్తయ్యాక జిల్లాలోని అన్ని మండలాల్లో జూన్ మొదటి వారంలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడితెరిచే నాటికి పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందిస్తాం.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), మే 14,** పాఠశాల పునః ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో పాఠశాలలకు అందించనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెంలోని జిల్లా పాఠ్యపుస్తక గోడౌన్ పరిశీలించిన ఆయన ఇప్పటికే 70 శాతం పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, మిగిలినవి ఈనెల 25 లోపు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయని, చేరుకున్న వెంటనే మండలాలకు అక్కడి నుండి పాఠశాలలకు సరఫరా చేస్తామని తెలిపారు. ఈసారి అన్ని రకాల పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మండల కేంద్రానికి చేరుస్తామని, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా మండలాల మండల విద్యాశాఖ అధికారి ద్వారా పాఠ్యపుస్తకాలు అందుకోవాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్తకాలు పాఠశాలకు సరఫరా అయ్యే సమయానికి పాఠశాలల్లో అందుబాటులో ఉండి పాఠ్యపుస్తకాలను సంగ్రహించి పాఠశాల పునః ప్రారంభం రోజున ప్రతి విద్యార్థికి అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ, నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## పోలియో పేషెంట్ కి పది వేలు ఆర్థికసాయం

● సేవాతత్పరుడు వాసుపల్లి
● అధికార దాహ కూటమి ప్రభుత్వంలో సంక్షేమం ఎక్కడ
● ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 14 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ పేదలకు ఎక్కడ కూడా సంక్షేమం అమలు చేయకపోవడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. 34 వ వార్డు కొబ్బరి తోటకు చెందిన పోలియో పేషెంట్ బొడ్డు ఎల్లాజీ ఇంటికి వెళ్లి వాసుపల్లి గణేష్ కుమార్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రూ.10 వేలు సొంత నిధులతో ఆర్థిక సహాయం అందజేశారు.కుటుంబానికి భరోసా కల్పించి, ధైర్యంగా ఉండాలన్నారు. ఏ కష్టమొచ్చిన అందుబాటులో ఉంటానని, వైద్య విద్య అవసరాలకు ఫోన్ కాల్ చేస్తే సహాయం అందిస్తానని తెలిపారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ విద్యా వైద్యం కల్పించాలన్న సంకల్పం కేవలం వైఎస్ఆర్సిపికే ఉందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అకుంట దీక్షతో విద్యా వైద్యంలో సంచలమైన మార్పులు తీసుకువచ్చి పేదల ముంగిటకు సేవలు అందజేసిన ఘనత జననేతదే అన్నారు. జననేత జగన్ ను సింగల్ గా ఎదుర్కొనే దమ్ము లేక మూడు పార్టీలు కలిసి కుతంత్ర రాజకీయాలతో అధికారంలోంచి తప్పించినప్పటికీ ఇప్పటికీ జగన్ పై పేదలకు ఉన్న ప్రేమ చెరపలేక పోయారన్నారు. మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమేనని, అన్ని వర్గాల ప్రజలకు మంచి రోజులు త్వరలో వస్తాయని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తోట పద్మావతి, ఆలయ చైర్మన్ లండ రమణ, 34 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు లింగం శ్రీను, అంబటి అప్పలరాజు, దూడ అప్పారావు,సౌత్ క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు సువార్త రాజు (సుబ్రహ్మణ్యం), సౌత్ బూత్ కమిటీ మరియు 39వ వార్డ్ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, గనగళ్ల రామరాజు, తదితర వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 14,**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జరుగుతున్న వృక్షంత్ర శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృక్షంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధా ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించ బడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, మౌలిక వసతులలో ఏ విధమైన అంతరాలు ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కి తెలియజేస్తే సాధ్యమైనంత వరకు ఏర్పాటు చేయటానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు ఎవరూ ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయ సర్వశక్తిమంతులని కావున వారంతా ప్రభుత్వ విద్య పరిరక్షణకు తప్పనిసరిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ, నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 150 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన జిల్లా పోలీసులు అధికారులు.

● బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 14,**సిఈఐఆర్ పోర్టల్ ద్వారా భాధితుల మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదుల తో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 150 మంది భాధితులకు ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. గడిచిన ఐదు నెలల కాలంలో మొత్తం 743 మొబైల్ ఫోన్లను కనిపెట్టి భాదితులకు అందజేయడం జరిగిందని తెలియజేసారు.పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.




ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటి సెల్ ఇంచార్జి సీఐ రాము, ఎస్సై సురేష్ మరియు ఐటి సెల్ సభ్యులు నవీన్, నరేష్, మహేష్, నరేన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మరో పేరు వాసుపల్లి

● జనసైనికునీ భార్యకు పది వేలు ఆర్థిక సాయం
● పార్టీలకతీతంగా ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 14** : మానవత్వానికి నిజమైన నిదర్శనం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్. వైయస్సార్సీపినీ అనుసరిస్తూ చేస్తున్న ఆయన సేవలో కులం మతం పార్టీలో చూడకుండా పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తూ చేయూతనందిస్తున్నారు. 34 వ వార్డు భూపేష్ నగర్ వాసి పెళ్లి జరిగి ఆరు నెలలకే ఫ్లెక్సీ కడుతూ పడిపోయి చనిపోయిన జన సైనికుడు కడితిరాజు (26) ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆయన భార్యకు వాసుపల్లి గణేష్ కుమార్ సొంత నిధులతో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు కడితి రాజు తల్లి వెంకటలక్ష్మి కి ఉన్న ఇద్దరు కుమారులు చనిపోయారు. భార్య కడితి లావణ్య చిన్న వయసులోనే విడో కావడం వాసుపల్లి మానవత్వాన్ని కలిచివేసింది. తక్షణమే స్పందించి ఆర్థిక సాయంతో పాటు కుటుంబానికి అండగా నిలబడతానని భరోసా కల్పించారు. ఏ సహాయం కావాలన్నా తన వద్దకు రావాలని, లావణ్యకు ఉద్యోగం అవకాశం కల్పిస్తానని ధైర్యం నింపారు. వాసుపల్లి ఓదార్పుతో కన్నీటి పర్యంతమైన భార్య లావణ్య తల్లి వెంకటలక్ష్మి.. వాసుపల్లికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సౌత్ మున్సిపల్ విభాగం అధ్యక్షురాలు మరియు 34 వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, 29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతల మాణిక్యాలరావు, 33వ వార్డ్ అధ్యక్షులు ముత్తబత్తుల రమేష్, 35వ వార్డ్ అధ్యక్షులు ఆలూపన కనకా రెడ్డి, సౌత్ బూత్ కమిటీ మరియు 39 వ వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్, ఎర్నిమాంబ ఆలయ చైర్మన్ లండ రమణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లింగం శీను, సౌత్ క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులు సువార్త రాజు( సుబ్రహ్మణ్యం), సౌత్ సంస్కృతం అధ్యక్షులు సూర్య నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, గుమ్మడి చంద్రమౌళి, వేణు, దూడ అప్పారావు, అంబటి అప్పలరాజు, సూరాడ లక్ష్మణ్, గార తాతబ్బాయి, ఏసారపు రాజు,వాలంటీర్ ఈతలపాక మంజు, రామరాజు, చేపలరాజు వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గున్నారు.



## కేంద్ర హిందీ సలహా సంఘం సభ్యునిగా పద్మభూషణ్

● శుభాకాంక్షలు తెలియజేసిన ద్రోణంరాజు శ్రీవత్సవ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 14 :** కేంద్ర హిందీ సలహా సంఘం సభ్యునిగా పద్మభూషణ్ ,ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ నియమితులయిన సందర్భంగా వారిని వైస్సార్సీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీవత్సవ మరియు వైజాగ్ బ్రాహ్మిన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కావూరి చరణ్ కుమార్ సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 14,**పాల్వంచ మునిసిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ నివాసి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి జన్మదిన సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ కాలనీలోని కాపర్తి స్వగృహంలో ఆయన చే కేక్ కట్ చేయించి శాలువాతో కొత్వాల సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, మాలోతు కోటి నాయక్, బోలిశెట్టి సాంబయ్య, జొన్నాడ కృష్ణ, రామచంద్రారెడ్డి, కే వెంకన్న, మస్నా శ్రీనివాసరావు కామాచారి,రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## అంజలి టీవీ రిపోర్టర్ అరుణ వివాహ వేడుకల్లో పాల్గొన విలేకర్లు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ ఆత్మకూర్ (ఎం మే 14** :ఆత్మకూరు మండల కేంద్రం అంజలి టీవీ రిపోర్టర్ తవిటి అరుణ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాత్రికేయులు ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ మచ్చ రమేష్,ఎస్కె అజీజ్,యాట ప్రవీణ్, మేడి స్వామి మౌర్య,తదితరులు పాల్గొన్నారు



# 32వ వార్డు అభివృద్ధి పనులకు సహకరించండి

- చలువ తోటలో కళ్యాణమండపం పూర్తి చేయాలి
- పిల్లలకు పార్కును ఏర్పాటు చేయాలి
- డ్రైనేజీలను మరమ్మత్తులు చేయాలి
- డ్రగ్స్, గంజాయి బ్యాచ్ ను అరికట్టాలి
- మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతి పత్రాలు అందజేసిన కందుల

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 14 :** జీవీఎంసీ 32 వ వార్డు అభివృద్ధి పనులకు విశాఖ నగర మేయర్
పీలా శ్రీనివాసరావు పూర్తిగా సహకరించాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు కోరారు. విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావును ఆయన చాంబర్లో కలిసి తమ వార్డు అభివృద్ధి పనులకు సంబంధించి నాలుగు నాలుగు వినతి పత్రాలను కందుల నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.
ఇప్పటికే కొన్ని పనులు పూర్తి అయినట్లు తెలిపారు.
అయితే ఇంకా వార్డులో కొన్ని సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కార నిమిత్తం మేయర్ ను కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు వెల్లడించారు.
గత పాలక మండలి లో విశాఖ నగర అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని చెప్పారు.
నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పడిన పాలకమండలి వార్డు అభివృద్ధి పనులకు పూర్తిగా సహకరించాలని కోరారు.
వార్డులో ప్రధానంగా చలువ తోటలో అదనపు అంతస్తుతో నిర్మాణం సాగుతున్న కళ్యాణ మండపాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే పిల్లల కోసం నేరెళ్ల కోనేరు వద్ద ఒక పార్కును అలాగే యువకుల కోసం ఒక జిమ్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా అల్లిపురం అలాగే నేరెళ్ల కోనేరు తో పాటు కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ పూర్తిగా కొలాప్స్ అయిందని చెప్పారు.
కొత్తగా డ్రైనేజీ పనులను ప్రారంభించాలని విన్నవించారు.
అలాగే అండర్ గ్రౌండ్ వర్క్ త్వరగా పూర్తి చేయాలి అన్నారు.
గుంతల మయమైన రోడ్ల మరమ్మత్తు పనులను ప్రారంభించాలని కోరారు. ఇక తమ వార్డుకు రైల్వే స్టేషన్ దగ్గరగా ఉండటంతో బయట నుంచి వచ్చే వ్యక్తులు ఇక్కడ డ్రగ్స్ అలాగే గంజాయి అమ్మకాలు చేస్తుండటం తో పాటు వాటిని సేవిస్తున్నారని తెలిపారు. వీరి వల్ల స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు.
ఇప్పటికే ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని చెప్పారు.
తమ వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్న వారి ఆట కట్టించాలని విజ్ఞప్తి చేశారు. ఏడు గుళ్ళ స్లమ్ ఏరియా విశాఖలో 70 ఏళ్ళ నుంచి ఉందని, ఈ ప్రాంతంలో సుమారు 60 కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుని ఇక్కడి వారికి పక్కా గృహాలను



ఏర్పాటు చేయాలని కోరారు. కందుల నాగరాజు విజ్ఞప్తిపై మేయర్ పీలా శ్రీనివాసరావు స్పందిస్తూ వినతులను పూర్తిగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అశ్వాపురంలో టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు.

- సంఘంలో సభ్యులుగా చేరండి.
- రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి పిలుపు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 14,**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపురంలో జర్నలిస్టులందరు తమ సభ్యత్వాలు రెన్యూవల్ చేసుకొని సంఘం బలోపేతానికి కృషి చేసారు. ఈ సందర్బంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్ళి పరిష్కారం దిశగా పట్టు పట్టే జర్నలిస్టు సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డు మెడికల్ బెనిఫిట్ ల కోసం కృషి చేసే సంఘం మన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జర్నలిస్టు సంఘాలలో రాష్ట్రం లోనే టీడబ్ల్యూజేఎఫ్ బలమైనదని అన్నారు. ఈ సారి సంఘం ఆధ్వర్యంలో సభ్యులందరికి జనరల్ ఇన్సూరెన్స్ కూడా అమలు చేస్తామన్నారు. జర్నలిస్టులందరు ఐక్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పినపాక డివిజన్ అధ్యక్షులు వెలమ రాజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సంపత్ రెడ్డి, సుదీర్ కుమార్,రాజు, జర్నలిస్టులు రాధకృష్ణ, గోపినాధ్, అంజనరావు, లెనిన్, వెంకటరావు, మల్లారెడ్డి, అర్జున్, నాగరాజు, నరేష్, నగేష్, శ్రీనివాస్, భూక్యా సుభాష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ పోటీ చేస్తుంది.పోలేపాక యాదయ్య

- సంస్థాగతంగా పార్టీ గ్రామ శాఖ, మండల మహాసభలు విజయవంతం చేయాలి- సిపిఐ



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 14.**ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి-సిపిఐ సిపిఐ పార్టీ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుంది- పోలేపాక యాదయ్య
వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామంలో శాఖ మహాసభలు ఓర్సు స్వామి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య పాల్గొని మాట్లాడుతూ సంస్థగతంగా అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ గ్రామ శాఖలలో మహాసభలు నిర్వహించుకోవడం జరుగుతున్నది. పార్టీ బలోపేతానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయి అని అన్నారు సంస్థగతపరంగా గ్రామ శాఖ మహాసభలు నిర్వహించి. మండల మహాసభలు నర్సాపురం గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నామని అన్నారు.. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆందోళన ఉద్యమాలు చేయవలసిన అవసరం కూడా ఉందని అన్నారు... రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామ శాఖలలో సర్పంచ్ ,ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలని అని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనతో గ్రామాలలో తీవ్రమైన సమస్యలే ఎదురవుతున్నాయి వెంటనే ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు
అనంతరం నూతన గ్రామ శాఖ ఎన్నుకోవడం జరిగినది కార్యదరిగా నార్కట్పల్లి మచ్చ గిరి, సహాయ కార్యదర్శిగా ఓర్సు స్వామి, కార్యవర్గ సభ్యులుగా ఎల్లంకి మహేష్ కూరెల్ల దేవేందర్, వడ్డేపల్లి లక్ష్మమ్మ,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది

# పాలేరులో మాఇంటి మణిదీపం కార్యక్రమం

**ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల తహశీల్దార్**

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం పాలేరు గ్రామంలో కలెక్టర్ ఆదేశానుసారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు కుసుమంచి మండలం లోని పాలేరు సెక్టార్,పాలేరు గ్రామపంచాయతీ లో ఆడపిల్లకు జన్మనిచ్చిన పిట్టల రాధ, నవీన్ దంపతులను,వారి కుటుంబ సభ్యులను జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.
ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల తహసీల్దార్ కరుణ శ్రీ , అంగన్వాడీ టీచర్స్ కల్యాణి,ఇందిరా, ఏ ఎన్ ఎం సుజాత, ఆశా కార్యకర్త పుష్పలత అలాగే ఐసిడిఎస్



సూపర్వైజర్ పుష్పవతి , పంచాయతీ సెక్రెటరీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మా గోడు వినే నాథుడే లేడా.

- "ప్రజలు ఉన్నది ఒకచోట నిర్ణయాలు తీసుకునేది మరోచోటనా.?"
- "మంగపేట మండలంలోని గొల్లగూడెం ఇసుక ర్యాంప్ కోసం నిర్వహించే పెసా గ్రామ సభను రాజపేట లో నిర్వహించాలి."
- "ప్రజా శ్రేయస్సు పై నిర్వహించే గ్రామ సభను ప్రజల ఆలోచన మేరకు నిర్వహించాలి.."
- "ప్రజా సమస్యపై సంబంధిత అధికారులకు రాజపేట ప్రజా వినతి పత్రం.."

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**రాజపేట గ్రామానికి చెందిన గిరిజన సొసైటీ సభ్యులు గొల్లగూడెం గ్రామం పూర్వం నుండి రాజపేట గ్రామపంచాయతీ లోనే కొనసాగిందని గతంలో గొల్లగూడెం గ్రామంలో నివసించే వారు ప్రస్తుతం రాజపేట గ్రామంలోని నివసిస్తున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు, రైతుబంధు చెక్కులు పంపిణీ కార్యక్రమం కూడా గొల్లగూడెం సంబంధించిన భూములకు సంబంధించిన రైతులకు రాజుపేట లోనే పంపిణీ చేశారన్నారు. రెవిన్యూ అధికారులు నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో కూడా గొల్లగూడానికి చెందిన రైతులు రాజపేటలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులకే హాజరయ్యారని అన్నారు. గొల్లగూడెం రెవిన్యూ గ్రామ పరిధిలో ఇసుక ర్యాంపు నిర్వహణ కోసం గతంలో సైటును పరిశీలించిన అప్పటి సర్వేయర్ మరియు తాసిల్దార్ సైతం లొకేషన్ మ్యాప్ లో గొల్లగూడెం ఇసుక ర్యాంపు రాజుపేట గ్రామపంచాయతీలో ఉన్నట్లు స్కెచ్ కూడా



ఇచ్చారన్నారు...అయితే గొల్లగూడెం ఇసుక రీచ్ మీద కన్నేసిన రమణక్కపేట కు చెందిన కొంతమంది కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు తమ స్వలాభాల కోసం గొల్లగూడెం రెవెన్యూ గ్రామాన్ని రమణక్కపేట గ్రామపంచాయతీలో ఉన్నట్లు చూపించాలని స్థానిక అధికారుల మీద ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది... ఇసుక ర్యాంపు గుర్తించడం కోసం జరిగేది పెసా గ్రామసభ కాబట్టి గ్రామ పంచాయతీ పరిధి కాకుండా పెసా గ్రామ పంచాయతీలు, వాటి ఆమ్లెట్ గ్రామాలు, వాటి పరిధిని పరిశీలించి గొల్లగూడెం పెసా గ్రామసభ రాజుపేట లో నిర్వహించగలరు. రమనక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు, కాంట్రాక్టర్లు చేస్తున్న ఈ కుట్రల వల్ల మా రాజుపేట పెసా గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం ఇసుక ర్యాంప్ కోసం గ్రామ సభ రమనక్కపేటలో నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తూ మా పొట్టలు కొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు . ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గొల్లగూడెం గ్రామపంచాయతీ సంబంధించిన పూర్వాపరాలు తెలుసుకొని సహృదయంతో మాకు న్యాయం చేయగలరని కోరుచున్నాము...

# ఆప్తుల ఆత్మీయుల మధ్య ఘనంగా లయన్ బుడ్డ భాగ్యరాజు జన్మదిన వేడుకలు



**మే 14, ( సీ కే న్యూస్) చేగుంట :** చరవాణి ద్వార భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నేతలు
భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దీవెనలు అందించిన ప్రముఖులు
తూప్రాన్ మున్సిపల్ 8వ వార్డు లో నిరుపేదలకు 12 రకాల నిత్యావసర సరుకుల పంపిణీ
తూప్రాన్ 8 వ వార్డు పీతా రెడ్డి కాలనీ, జగ్గయ్యపేట తాజా మాజీ సర్పంచ్ ఆత్మీయులు, ఆప్తుల ఆశీర్వాదాల మధ్య లయన్ బుడ్డ భాగ్యరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రముఖులు చరవాణి ద్వార భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు. తూప్రాన్ మున్సిపల్, పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ 8వ వార్డులోని నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. భాగ్యరాజుకు దీనితో అటు ప్రముఖుల దీవెనలు, నిరుపేదల ఆశీర్వాదాలు లభించాయి. ఈ సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భాగ్యరాజు కు హృదయ పూర్వక అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదిస్తున్నాను అని అన్నారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోన్ లో మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ నీ కోరికలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సూచించారు. అనంతరం ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్ మాట్లాడుతూ ఎన్నటికీ తరగని ఆయురారోగ్యంతో జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ 41 ఏళ్లు పూర్తి చేసుకొని 42 వ వసంతంలోకి అడుగుతున్న భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ 42వ నూతన వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంలో భాగ్యరాజు నూతన భావాలకు, సరికొత్త ఆలోచనలకు బాటలు వేయాలని ఆశీర్వాదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఒక నూతనత్వాన్ని అపాధించుకుంటూ ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆరోగ్యంగా అష్టఐస్వర్యాలతో సంతోషంగా జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ ముందుగా కేక్ కట్ చేయించి, తలపాగా ధరించిపిచ్చి పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ బర్త్ డే భాయ్ భాగ్యరాజు కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ సర్పంచ్ గా, ఎంపీటీసీ గా సేవలందించిన మహనీయుడని వారి సేవలను శ్లాఘించారు. నేడు మరో అడుగు ముందుకు వేసి తూప్రాన్ మున్సిపల్ పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ లో 8వ వార్డ్ కౌన్సిలర్ గా గెలిచి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఆశిస్తూ అస్ప్వాధించారు. భాగ్యరాజు వేసే ప్రతి అడుగు, గడిపే ప్రతి ఘడియ, పలికే ప్రతి పలుకు, చేసే ప్రతి చర్య ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, వడియారం సర్పంచ్ నర్సింలు, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, అర్.ఎం.పి, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్, హజార్, సమీర్, గరిగె నర్సింగ్ రావు, కుమ్మరి రమేష్, రాము, ఆకుల కుమార్, బల్ రాంరెడ్డి, మంజు బేరి నాగరాజ్. శేకులు యాదవ్, ఇస్లాంపూర్ వెంకటేష్, అచ్యుత్ రెడ్డి, హరిహర ప్రింటింగ్ ప్రెస్ యాజమాని, జర్నలిస్ట్ మచ్చ యాదగిరి, దొంతి యాదగిరి, డి.సత్యనారాయణ యాదవ్, మహేష్ యాదవ్, లంబ వెంకటేష్, తాటి విశ్వం, కిష్టాపూర్ రవి, అరిగే శ్రీనివాస్, రమేష్ యాదవ్, మోటార్ మెకానిక్ లయన్ రావు, బోయినీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడులు, విపత్తులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**అనకాపల్లి సి కె న్యూస్ ప్రతినిధి:** ఉగ్రదాడులు, విపత్తులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం అనకాపల్లి పట్టణం బైపాస్ రోడ్డు లోని జయభేరి మారుతి షోరూం ఎదురుగా ఉన్న గ్రీన్ హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ లో శేషాద్రి బ్లాక్ వద్ద జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ డ్రిల్ ఆసాంతం ఆశక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా పాత్రికేయులతో డి.ఆర్.ఓ. మాట్లాడుతూ గ్రీన్ హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ లో శేషాద్రి బ్లాక్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు.
జాతీయ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన (ఎస్ఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్) దళాలు మరియు రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, వైద్యారోగ్య శాఖలు, జాతీయ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన (ఎస్ఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్) దళాలు విన్యాసాల్లో భాగస్వామ్యం అయ్యయ్యాన్నారు. అపార్ట్మెంట్లో సుమారుగా 400 నుంచి 500 దాకా జనాభా ఉంటారని ఇలాంటి అపార్ట్మెంట్ లలో ఎక్కువగా మానవ నష్టాలు ఉండే అవకాశాలుంటా యని, అప్పుడు బాంబు పేలితే, ఆ భవనం కూలిపోతే ఏం చేయాలి, సైరన్ మోగినప్పటి నుంచి చివరికి వారు రెస్క్యూ చేసి హాస్పిటల్ కి చేర్చేదాకా వివిధ రకాల డ్రిల్స్ ని మొదట అధికారులు చూపించడం జరిగిందన్నారు. వినూత్నమైన పరికరాల గురించి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. విపత్తుల యాజమాన్య సంస్థ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహిస్తారని అన్నారు. అన్ని శాఖాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తినష్టం జరగకుండా చూడాలని అన్నారు. అధికారులు కూడా డ్రిల్ గురించి నేర్చుకున్నారన్నారు. తరువాత ఇక్కడున్న పౌరులచేత రెస్క్యూ చేయించడం జరిగిందని తెలిపారు. మాక్ డ్రిల్ పట్ల పిల్లలు, మహిళలకు, యువకులకి ఎక్కువగా అవగాహన రావాలన్మారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో సీజ్ ఫైర్ ఉన్నా సరే ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం యంత్రాంగం వచ్చినప్పుడు వారికి ఎలా సహకరించాలి అనేది తెలుసుకోవాలన్నారు. అంతకుముందు అకస్మాత్తుగా ఏదైనా విపత్తు సంభవిస్తే, విపత్కర, సంక్షోభ పరిస్థితులు ఎదురైతే, యుద్ధం వల్ల బాంబులు పడి లేదా గ్యాస్ లీక్, షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే, అలాంటి సమయంలో ప్రభుత్వం ఏవిధమైన సహాయ చర్యలు తీసుకుంటుంది, వివిధ ప్రభుత్వ శాఖలు ఎటువంటి చర్యలు చేపడతాయి.. ఆయా శాఖల సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలను ఏవిధంగా కాపాడతారు అన్న అంశాలను కళ్లకు కట్టినట్టు చేసి చూపించారు. బాంబులు, ఇతర ప్రేలుడు పదార్ధాలను నిర్వీర్యం చేసే విధానాన్ని కూడా వివరించారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, వైద్యారోగ్య శాఖ, ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, తదితర శాఖలు ఈ విన్యాసాల్లో భాగస్వాములు అయ్యాయి. పై అంతస్థులో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అక్కడికి అగ్నిమాపక సిబ్బంది చేరుకోవడం, క్షతగాత్రులను అక్కడినుంచి క్రిందకి దించడం, వారికి వైద్య సహాయాన్ని అందించడం, హుటాహుటిన అంబులెన్సు ద్వారా ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ సిబ్బందికి ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది సహాయ పడటం, అప్పటికీ పరిస్థితి అదుపులోనికి రాని పక్షంలో ఎన్డిఆర్ఎఫ్ దళాలు జత కలవడం, ప్రజల ప్రాణాలను రక్షించి, సహాయ చర్యలు చేపట్టడం తదితర అంశాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ ప్రేరేపిత ప్రమాదాలను సైతం ఎదుర్కొనే విధానాన్ని వివరించి, అధికారులు తమ సన్నద్ధతను తెలియజేశారు.

## తెలుగు సినీ గీత రచనకు ఆద్యులు

- చందాల కేశవదాసు
- పముఖ సాహితీవేత్త డాక్టర్ నల్లా



**అమలాపురం సికె న్యూస్ ప్రతినిధి**తెలుగు సినీగీత రచనకు ఆద్యులు చందాల కేశవదాసు అని, తొలి తెలుగు నాటక కర్త గా,గాయకుడిగా, హరికథ కళాకారుడిగా శతావధానిగా ప్రతిభ కు ప్రతిరూపంగా నిలిచిన కేశవదాసు చరిత్ర కెక్కారని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపక సంఘం గౌరవ ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి అన్నారు. అమలాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ, సాయి సంజీవిని వాకర్స్ యోగా ఆరోగ్య సేవా సంస్థ, కోనసీమ రచయితల సంఘం బుధవారం నిర్వహించిన చందాల కేశవదాసు వర్ధంతి సభలో నరసింహా మూర్తి ప్రసంగించారు. నాటకాల్లో మొదట పాడే "పరబ్రహ్మ పరమేశ్వర..." అనే గొప్ప కీర్తనను తెలుగు వారికి అందించి తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానానికి సంపాదించి కేశవదాసు తెలుగు శిఖరమని ఆయన అన్నారు. 1931లో భక్త ప్రహ్లాద చిత్రంలో పాటలు రాస్తూ సినిమా జీవితాన్ని ప్రారంభించారని ఆయన అన్నారు. ఆ సినిమాలో ఆయన రాసిన పాట "పరితాప భారంబు భరియింప తరమా..." పాట ఇంకా జనం గుండెల్లో ఉందన్నారు. సభకు కోనసీమ రచయిత సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ హరికథలు చెప్పడంలో కేశవదాసు అందె వేసిన చేయ్యని ఆయన అన్నారు. రామ భక్తుడిగా భక్తులకు ఎన్నో సేవలు చేశారని ఆయన అన్నారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్రకార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ, బుర్రకథ కళాకారుడు కడలి సత్యనారాయణ, కడలి రామకృష్ణారావు , వై ఆర్ కె నాగేశ్వరావు ,డాక్టర్ శ్రీపాద రామకృష్ణ, పసలపూడి సతీష్, మెండి కమల , దొడ్డి సత్య వేణి రాజమహేంద్రవరం పాల్గొన్నారు. తొలుత చందాలకేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి బీ.వీ.వి సత్యనారాయణ , నల్లా నరసింహమూర్తినివాళులర్పించారు.

## మురమళ్ళలోవీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ పై అవగాహన.





**అమలాపురం సికె న్యూస్ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ తాడేపల్లి - గుంటూరు ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వారు సంయుక్తంగా మే నెల 12-నుండి జూన్ 30 వరకు వీధి నాటకము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించదలచారు. దీనిలో భాగంగా కళాజాత బృందంతో ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ సూపర్వైజర్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం మురమళ్ళ లో బుధవారం కళాజాత బృందం ద్వారా జరిగే వీధి నాటక కార్యక్రమాన్ని మురమళ్ళ సంతమార్కెట్ నందు ప్రదర్శించారు. వీధి నాటకం ద్వారా హెచ్ఐవి వ్యాప్తి, హెచ్ఐవి /ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో వారితో కలిసి ఎలా జీవించాలి, చికిత్స గురించి, కండోము యొక్క ఉపయోగం గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కళాజాత ప్రోగ్రాం ఎక్కువ ప్రజలు ఉన్నటువంటి ప్రదేశాలలో మార్కెట్ ఏరియాలో,రవాణా సౌకర్యము రద్దీగున్న ప్రదేశాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ప్రభావితం ఉన్నటువంటి గ్రామాలలో ఈ వీధి నాటకము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై పూర్తి అవగాహన కల్పించే నిమిత్తం ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబి అధికారి డాక్టర్.భరతలక్ష్మి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ,నివారణ విభాగం కొత్తపేట ఐసిటిసి కౌన్సిలర్ మెల్లం దుర్గాప్రసాద్,జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది, ఏఎన్ఎం కె.వెంకటరమణి, కె.సత్యనారాయణ,సిహెచ్. శాంతి,జి.అమల,పి.రామలక్ష్మి, దొరబాబు, కె.శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చైతన్య భారతి స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పరవాడ సికె న్యూస్ ప్రతినిధి:**అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెద్దముసిడివాడలో ఉన్న చైతన్య భారతి స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు పెద్దముసిడివాడ పంచాయతీలో ఉన్న చుట్టుపక్క గ్రామాల నుండి కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. కంటికి సంబంధించి పరీక్షలలో 135 మంది పాల్గొనగా అందులో 35 మందికి కంటికి ఆపరేషన్ చేయాలని వైద్యులు పరీక్షలు చేసి చెప్పడం జరిగింది. ఈ కంటి ఆపరేషన్ ని కూడా ఈ 35 మందికి శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ చేసి తిరిగి క్షేమంగా తమ స్వగ్రామానికి తీసుకువస్తారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ డాక్టర్స్ వివేక్, సతీష్ ,అరుణ్ కుమార్ మరియు చైతన్య భారతి స్కూల్ కరస్పాండెంట్ రమణ మరియు స్టాప్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వేళల్లో సంక్షేమ పథకాలు

- ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం
- ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలు మోసం చేశారు
- రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికి వేళల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గము ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం అన్నారు.

ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసారు, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు.

ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖకు 11,600 కోట్లు ఖర్చు పెడుతున్నాము రాబోయే రోజుల్లో వైద్య రంగానికి మరింత నిధులు కేటాయిస్తాం అన్నారు.

ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వివరించారు.

ప్రజా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం అన్నారు.

మొదటి సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మిస్తున్నామని, ఇ 0దుకు 22,500 కోట్లు కేటాయించాం అన్నారు.

అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్తు, పామ్ ఆయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు.

ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల పుట్టి లేనివాడు అందజేశాం అన్నారు.

రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో పెద్ద రోగం వస్తే ఇల్లు వాకిలి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు.

రాజు ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాం, ఆధారంగా కొత్త చికిత్సలను చేర్చాం రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న పెద్ద భరోసా ఇది అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తున్నాం, అదే కుటుంబంలో పిల్లలు చదువుకునేందుకు ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తాం అన్నారు. ఈ పాఠశాల నిర్మాణానికి 11,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న పిల్లలు చదువుకుంటే వారి ఫీజు రియంబర్స్మెంట్ చేస్తున్నాం అన్నారు.

90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు.

500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలిగిస్తున్నాం అన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రారంభించామని, జూన్ 2న సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు.

# ఆడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లు......



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అమ్మాయి జన్మిస్తే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలి
- మగవారితో సమానంగా ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు.లి
- ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -14:**సమాజంలో ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి ఉత్తమ ప్రతిభతో మొదటి స్థానాల్లో ముందు ఉంటున్నారని, అడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లుగా నిలుస్తుందని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో కోటేశ్వరి కుటుంబ సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు కలిసి రంగుల ముగ్గులతో వాకిలిని, మామిడి తోరణాలతో ఇంటిని ఆందంగా అలంకరించి కలెక్టర్ కు ప్రత్యేక ఆహ్వానంగా ఘనంగా స్వాగతించారు. గూడూరు కోటేశ్వరి- లక్ష్మీనారాయణ రెడ్డి దంపతులకు 16 ఏప్రిల్, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, తాతయ్య, అమ్మమ్మ, తాతయ్య లను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్, పాపకు నూతన దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని, పూలతో ముస్తాబుచేసిన ఊయలలో పాపను ఉంచి, ఊయలను ఊపుతూ చిన్నిపాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. ప్రపంచానికి ఆడపిల్లల అవసరం ఏలాంటిదో వివరించారు. మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు అమలు చేసే విధానంకు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

ఆశా కార్యకర్తలు అందరూ కలిసి ఆడబిడ్డ సంరక్షణ అవగాహన కల్పించే విధముగా పాట రూపంలో పాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, కుటుంబం భరోసా ఉండాలని తెలిపారు. ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి మొదటి మూడు స్థానాల్లో వారే ముందు ఉంటున్నారని, మహిళలు అంతరిక్షానికి వెళ్లి వస్తున్న తరుణంలో తల్లిదండ్రులు తమ ఇంట్లో జన్మించిన ఆడపిల్లలకు అండగా ఉండి ఎదగనిచ్చి, మంచిగా చదివించి ఉన్నత స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు.

ఆడపిల్లలు ఉన్న ఇల్లు ఆనందాలతో నిండి ఉంటుందని, మగ పిల్లల కంటే ఎక్కువగా ప్రేమ, ఆప్యాయతతో ఉంటారని, వారిని ఎదగనిచ్చి, సమాజంలో ఒక స్థాయిలో ఉండేందుకు అండగా నిలవాలని అన్నారు.

ఆమ్మాయిలకు మంచి జీవితం అందించేందుకు ఆడబిడ్డలను గొప్పగా ఎదగనివ్వాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, అమ్మాయి పుడితే ఇంటికి దేవత వచ్చిందని భావించాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శు భాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆర్యోగ శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలి

**అనకాపల్లి(పబ్లిక్ వ్యూ), మే 14:** జిల్లాలో ఏర్పాటుచేసిన వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలని జాయింటు కలెక్టరు మరియు ఇంచార్జి జిల్లా కలెక్టరు ఎమ్. జాహ్నవి తెలిపారు. బుధవారం జాయింటు కలెక్టరు కార్యాలయంలో వేసవి క్రీడా శిబిరాల క్రీడాకారులకు క్రీడా పరికరాలు పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 50 వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. విద్యార్థులందరూ క్రీడా శిబిరాలను వినియోగించుకొని ఆటలలో బాగా రాణించాలని, భవిష్యత్తులో పతకాలు సాధించాలని తెలిపారు. ఆటల వలన విద్యార్థుల మనోవికాశం పెరుగుతుందని, ఆరోగ్యం బాగుంటుందని, చదువులో రాణిస్తారని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి క్రీడా శిబిరానికి అయిదువేల రూపాయలు విలువచేసే క్రీడా పరికరాలను పంపిణీచేయడం జరిగిందని తెలిపారు. క్రీడా పరికరాల నాణ్యతగూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎల్.వి. రమణ క్రీడా శిక్షణా శిబిరాల వివరాలు తెలియజేస్తూ జిల్లాలో ఏర్పాటుచేసిన 50 శిక్షణా శిబిరాలకు 982 మంది విద్యార్థులు పేర్లు నమాదు చేసుకున్నారని, వారిలో 612 మంది బాలురు, 370 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. వీరికి 20 క్రీడా అంశాలలో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. 8 నుండి 14 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులలో ప్రతిభావంతులను గుర్తించి వారిని ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం క్రీడా శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రీడా పరికరాల పంపిణీ కార్యక్రమంలో అచ్చుతాపురం, జిల్లాపరిషత్ పాఠశాల క్రీడా శిబిరం, హరిపాలెం రగ్బీ ఆట శిబిరం, అక్కిరెడ్డిపాలెం క్రీడాశిబిరం విద్యార్థులు పాల్గొన్నారు.



హోహోహోహో

కో కో ఆటలో జాతీయ స్థాయిలో రజత పతక విజేత శ్యామ్ ప్రసాద్ ను ఇటీవల జరిగిన సివిల్ సర్వీసెస్ ఆటల పోటీలలో వెండి పతకం సాధించినందుకు ఇంచార్జి కలెక్టరు అభినందించారు.

ఈ కార్యక్రమంలో కోచ్ లు కె.త్రిమూర్తులు, రెహమాన్, చిరంజీవి, రమేష్ పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దొంగలకు బిగ్‌షాక్



**కాకినాడ, మే 14,** సివిల్ సప్లై వ్యవస్థ ద్వారా పేదలకు చౌకధరకే బియ్యం పంపిణీ చేస్తోంది ప్రభుత్వం. ఇందులో పందికొక్కుల్లా మారిన కొందరు ఈ పేదల బియ్యాన్ని దారి మళ్లిస్తూ జేబులు నింపకుంటున్నారు. ఇప్పటి వరకు ఇలాంటి కేసుల్లో ఇరుక్కున్న వారంతా చిన్న చిన్న జరిమానాలు, శిక్షలతో బయటపడుతున్నారు. ఇకపై అలా చేయడానికి వీల్లేకుండా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేషన్ బియ్యం దొంగలకు గట్టి దెబ్బే తగలనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే రేషన్ బియ్యం దారి మళ్లించేవారిపై రౌడీషీట్ తెరవాలని ఆదేశించారు. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థ అయిన రేషన్ డిపోల నుంచి, ఇతర మార్గాల నుంచి పీడీఎస్ బియ్యం దారిమళ్లించే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇకపై అయినా పేదలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం దోపిడీకి అడ్డుకట్టపడుతుందంటున్నారు.సివిల్ సప్లై వ్యవస్థ ద్వారా రేషన్‌డిపోలకు చేరుతోన్న రేషన్ బియ్యం పలు రకాలుగా పక్కదారిపడుతోంది. చాలా మంది కార్డుదారులు తమకు అవసరం లేకపోయిన బియ్యాన్ని అదే రేషన్ డీలర్లకు అమ్మేస్తున్నారు. లేదా దళారులుకు అమ్ముతుంటారు. ఈ రకంగానే చాలా వరకు బియ్యం పక్కదారిపడుతోంది. వీటిని భారీ మొత్తంలో నిల్వ చేస్తోన్న దళారులు తిరిగి మిల్లర్లకు అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. దీంతో అసలు ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.. పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసిన మిల్లర్లు వాటిని రీపాలిష్ చేసి ఆకర్షిణీయమైన ప్యాకింగ్‌లు చేసి మళ్లీ అవే బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో దర్జాగా అమ్ముతున్నారు. భారీ ధరలకు విక్రయాలు చేస్తున్నారు.. చాలా మంది సన్నగా పాలిష్ పెట్టిన బియ్యం అని కొనుగోలు చేస్తున్నారు. కానీ అవి రేషన్ బియ్యమేనని గ్రహించక అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. మిల్లర్లు మరో రకమైన మోసాలకు పాల్పడుతున్నారు. తమ వద్ద నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం తిరిగి ప్రభుత్వానికే విక్రయిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. కొందరు బడా బాబులు అయితే భారీ మొత్తంలో నిల్వ చేస్తున్న పీడీఎస్ బియ్యం వేరే ప్యాకింగ్‌ల్లోకి మార్చి వాటిని విదేశాలకు తరలిస్తున్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతి చేస్తున్నారు. అందుకే కాకినాడ పోర్టులో సివిల్ సప్లై శాఖ మంత్రి పలు దఫాలు ఆకస్మిక దాడులు చేసి గొడౌన్లలో ఎగుమతులకు నిల్వచేసిన పెద్దఎత్తున బియ్యంను గుర్తించి సీచ్ చేయించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం కాకినాడ పోర్టులో ఆకస్మిక తనిఖీలుచేసి స్టెల్లా షిప్ గొడౌన్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భారీగా రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు.అత్యవసర సరకుల చట్టం 1955 చట్టం ద్వారా 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. అత్యవసర సరకులను చట్టవిరుద్ధంగా అక్రమ రవాణాచేయడం, లేదా స్వాధీనం చేసుకొని నిల్వ ఉంచడం గుర్తిస్తే ఈ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. అయితే ఈ తరహాలోనే రేషన్ బియ్యం అక్రమంగా నిల్వచేయడం, అక్రమంగా రవాణా చేస్తు చిక్కుతున్న సందర్భాల్లో 6ఏ కేసులు అధికారులు నమోదు చేస్తున్నారు. ఈ నేరం రుజువైతే మూడు నెలల పాటు జైలు, లేదా జరిమానా శిక్ష పడుతుంది. నేర తీవ్రత ఎక్కువైనా శిక్షలు తక్కువగా ఉండడం, ఏ మాత్రం భయపడని అక్రమార్కులు మళ్లీ పీడీఎస్ బియ్యం దోపిడీలకు పాల్పడుతున్నారు. నిందితుడు మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడితే శిక్ష తీవ్రత పెరిగి ఆరు నెలల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు, జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. కేసులు నమోదుల సమయంలో రాజకీయ ఒత్తిళ్లు తదితర కారణాలతో వేరే కొత్త వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో శిక్షలు పడకుండా అక్రమార్కులు తప్పించుకుంటున్నారు. దీంతో చాలా ఈజీగా డబ్బులు సంపాదించుకుంటున్న అక్రమార్కులు మళ్లీమళ్లీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ అక్రమ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటోంది.. ఇందులో భాగంగా 2024 డిసెంబర్ నాటికి 1066 కేసులు నమోదు కాగా 729 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.. ఇందులో కాకినాడ జిల్లా, ప్రకాశం జిల్లాలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. 729 మందిని ఈ కేసుల్లో అదపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపారు. 60 టన్నుల వరకు పీడీఎస్ బియ్యం స్వాధీనంచేసుకోగా కాకినాడ జిల్లాలో 25, 386 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడలో గుర్తించిన 50,000 మెట్రిక్ టన్నుల బియ్యంలో ఇది ఒక భాగంగా అధికారులు చెబుతున్నారు.పేదలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం అక్రమార్కుల పాలవ్వడంపై కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముందు నుంచి సీరియస్‌గా తీసుకుంది. ఈనేపథ్యంలోనే కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతోన్న అక్రమ పీడీఎస్ బియ్యం ఎగుమతులపై దృష్టిసారించి పలు కేసులు నమోదు చేసింది. తాజాగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, ఎగుమతులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. ఈనేపథ్యంలోనే పీడీఎస్ బియ్యం అక్రమంగా దోచుకుంటున్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని ఆదేశించడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇంతవరకు 6ఏ కేసులతో ఏం ఫరవాలేదని భావించి తమ అక్రమ దందా చేస్తోన్నవారికి ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో కంటిమీద కునుకు కరువైన పరిస్థితి తలెత్తుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు..

# ఎయిమ్స్ లో రోబోటిక్ సర్జరీలు

**అమరావతి, మే 14,** : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలో ఉన్న మంగళగిరి ఎయిమ్స్ ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. ఎయిమ్స్‌లో ఉన్న విభాగాలతోపాటు తాజాగా గుండెకు సంబంధించి సర్జరీ విభాగాన్ని ప్రారంభించినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ అహంథెం సాంతా సింగ్ తెలిపారు. ఎయిమ్స్‌లో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలూ అందుబాటులోకి రాగా.. ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీని కూడా విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలను ప్రారంభించామన్నారు.ఎయిమ్స్‌లో నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాక్‌థాన్‌ను నిర్వహించారు. ఎయిమ్స్ నుంచి మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కార్డియాక్ అరెస్ట్ సమయంలో అత్యవసరంగా నిర్వహించాల్సిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌ని ముఖ్యమంత్రికి అత్యవసర వైద్యసేవల నిమిత్తం కంటింజెన్సీ ఆసుపత్రిగా కూడా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇప్పటి వరకు మణిపాల్ ఆసుపత్రి ఒక్కటే కంటింజెన్సీ ఆస్పత్రిగా ఉంది.కేంద్రం విభజన చట్టం ప్రకారం అమరావతి పరిధిలోని గుంటూరు జిల్లా మంగళగిరిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు అక్కడ పనుల్ని వేగవంతం చేస్తూ ఒక్కో విభాగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఎయిమ్స్‌లో ప్రజలకు సేవలు కూడా అందుతున్నాయి. ఈ మేరకు ఇటీవల ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణం కోసం భూమిని కేటాయించారు. నేషనల్ హైవే పక్కన 10ఎకరాల భూమి కోసం ప్రతిపాదనలు పంపించారు. 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కాలేదు.. ఈ విషయాన్ని గమనించి, అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ చొరవతో.. ఎయిమ్స్‌కు వెళ్లే దారిలో నేషనల్ హైవే పక్కన కొలనుకొండలో 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు అక్కడ ట్రామా కేర్ ఏర్పాటుకు అడుగులుపడుతున్నాయి. ఎయిమ్స్‌కు 965 పడకలు మంజూరు కాగా.. ప్రస్తుతం 650 ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచడంతో పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు

### విమ్స్ లో మోకాళ్ల ఆస్పత్రికి ఆపరేషన్లు

విశాఖపట్నంవాసులకు తీపికబురు.. రూపాయి ఖర్చు లేకుండా మోకాళ్ల నొప్పులకు ఫ్రీగా ట్రీట్మెంట్ అందుతోందని మీకు తెలుసా. అవును నగరంలో విమ్స్ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. విమ్స్‌లోని ఎముకల విభాగానికి ఎక్కువ మంది వస్తుండగా.. మోకాళ్ల నొప్పులకు అత్యాధునిక ప్లాస్మా చికిత్స ఉచితంగా అందుబాటులో ఉంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేలల్లో ఖర్చయ్యే ఈ చికిత్సను విమ్స్‌లో ఉచితంగా అందిస్తున్నారు. దీని ద్వారా చాలా మంది నొప్పుల నుంచి ఉపశమనం పొందుతున్నారు. విమ్స్ ఆసుపత్రి ఇప్పుడు కేజీహెచ్‌కి మరో ఆసుపత్రిలా ఉపయోగపడుతుంది. కేజీహెచ్ దూరంగా ఉన్నవాళ్లు, శివారు ప్రాంతాల వాళ్లు ఇక్కడికి వస్తున్నారు. ప్రతిరోజు 500 నుంచి 700 మంది ఓపీకి వస్తుంటారు. అందులో 180 నుంచి 225 మంది వరకు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటారు. అన్ని విభాగాలకన్నా ఎముకల సమస్యలతో వచ్చేవాళ్లే ఎక్కువ.విమ్స్‌లో మోకాళ్ల నొప్పులకు సరికొత్త ప్లాస్మా ట్రీట్‌మెంట్ ఉంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ ట్రీట్‌మెంట్ చేయించుకుంటే చాలా డబ్బులు అవుతాయి. కానీ విమ్స్‌లో మాత్రం ఉచితంగా చేస్తున్నారు. దీని ద్వారా ఏటా వేల మంది నొప్పులు తగ్గిపోతున్నాయి. 50 ఏళ్లు దాటకుండానే చాలామంది మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని.. కొంతమందికి మోకాళ్ల చిప్పలు అరిగిపోయి నడవలేని పరిస్థితి వస్తుంది. దీనికి ప్లాస్మా థెరపీ అనే కొత్త వైద్యం అందుబాటులో ఉంది.బయట ఆసుపత్రుల్లో ఈ ట్రీట్మెంట్ ఖరీదైనది కావడంతో పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి విమ్స్‌లో ఉచితంగా ప్లాస్మా చికిత్స అందిస్తున్నాము అన్నారు. ఈ ట్రీట్‌మెంట్‌లో మోకాళ్లలోని రక్తాన్ని తీసి, దాని బదులు ప్లాస్మాను ఎక్కిస్తారు. ఇలా రెండు మూడు సార్లు చేస్తే రోగులు నార్మల్‌గా నడవగలుగుతారు. ఈ విభాగంలో 5 మంది డాక్టర్లు, 10 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడేవాళ్లకు పీఆర్‌పీ విధానంలో ట్రీట్‌మెంట్ చేస్తున్నారు అక్కడి డాక్టర్లు. దీనివల్ల రోగులు నొప్పి లేకుండా నడవగలుగుతారని.. ఈ తరహా చికిత్స రాష్ట్రంలో మరే ఇతర ప్రభుత్వాసుపత్రిలో లేదని.. ఆ ఘనత విమ్స్‌కే దక్కుతుందంటున్నారు. ఎముకల విభాగం ఓపీకి ఎక్కువ మంది వస్తుండగా.. ఫిజియోథెరపీతోనే చాలామందికి నొప్పులు తగ్గుతున్నాయట.. అవసరమైన వాళ్లకు ఆపరేషన్లు కూడా చేస్తున్నారు డాక్టర్లు. విమ్స్‌లో ఏడాదిలో మోకాళ్ల చిప్పల మార్పిడి - 38, తుంటి ఎముక - 22, ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా థెరపి(పీఆర్‌పీ) (మోకాళ్ల నొప్పులు ఉన్న వారికి) - 1800, ఫిజియో థెరపి - 18,000 పూర్తిచేశామంటున్నారు. విశాఖవాసులు ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు విమ్స్ డాక్టర్లు.

# కోట్ల ఇంటి పేరు కనుమరుగునా

**కర్నూలు, మే 14,** :మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నారా? లేదా? అని అనిపించేలా ఉంది. గతంలో ఏ పదవీ లేనప్పుడే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి యాక్టివ్ గా తిరిగే వారు. అంతేకాదు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ఇంటిపేరు తెరమరుగు కాకుండా సూర్యప్రకాశ్ రెడ్డి ప్రయత్నించేవారు. కానీ 2024 ఎన్నికల నాటి నుంచి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎందుకో మౌనంగా ఉండటంతో పాటు ఒక శాసనసభ నియోజకవర్గానికే పరిమితయ్యారు. ఒకప్పుడు కర్నూలు జిల్లాను శాసించిన కోట్ల కుటుంబం ఇప్పుడు కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితమయింది. ఇక పార్టీలోనూ ఆయనకు పెద్దగా ప్రయారిటీ కనిపించకపోవడంతో తాను పార్టీ మారి తప్పు చేశానా? అన్న ఆలోచనలో పడిపోయారంటారు.కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి కుమారుడు. ఇప్పటికీ కోట్ల ఫ్యామిలీకి కర్నూలు జిల్లాలో మంచి పేరుంది. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం అంటే ఆయనకు ఎనలేని ప్రేమ. అక్కడి నుంచి గెలిచి కాంగ్రెస్ హయాంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కేంద్ర మంత్రి పదవి కూడా దక్కించుకోగలిగారు. మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగానే కాకుండా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిపోయారు.

ఎన్నో ఆశలు పెట్టుకుని పార్టీలో చేరిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి తర్వాత జరుగుతున్న పరిణామాలు రాజకీయంగా నీరసం తెప్పించాయని చెప్పాలిడోన్ నియోజకవర్గం నుంచి కూటమి హవాలో గెలుపొందిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా అది జరగలేదు.దీంతో ఆయన సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చాలా రోజుల తర్వాత శాసనసభకు పోటీ చేశారు. నిజానికి ఆయన కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాలని ఉన్నా చంద్రబాబు డోన్ టిక్కెట్ ఇవ్వడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఆయన శాసనసభకు పోటీ చేయాల్సి వచ్చింది. ఆయన ఎన్నికల వేళ నేరుగా కూడా ప్రజలతో చెప్పారు. తాను కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాల్సి ఉందని, అయితే అనివార్య కారణాలతో పోటీ చేయలేకపోయానని కన్నీటి పర్యతంతమయ్యారు. నిజానికి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎప్పుడూ శాసనసభ వైపు చూడలేదు. ఢిల్లీ వైపు ఆయన చూపు ఉంటుంది. పార్లమెంటు సభ్యుడిగా ఉంటే ఆ గౌరవం వేరు అని ఆయన భావిస్తారు. కుటుంబానికి ఉన్న ప్రతిష్టతో పాటు గౌరవం కూడా

నిలబడుతుందని ఆయన అనుకుంటారు.కర్నూలు జిల్లా నుంచి టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలు మంత్రులుగా ఎంపిక చ్చేసుకోవడంతో కోట్ల సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే కేఈ కుటుంబానికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే రెండు కుటుంబాలకు రాజకీయ వైరం ఈ నాటిది కాదు. అందుకే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని చంద్రబాబు పక్కన పెట్టారన్న వాదనల్లో కూడా నిజముంది. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆయన పెద్దగా హాజరు కావడం లేదు అని చెబుతున్నారు. డోన్ లో అప్పుడప్పుడు పర్యటిస్తూ తాను ఎమ్మెల్యే అనేకంటే మాజీ ఎంపీగానే ఆయన చెలామణి అవుతూ తిరుగుతున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మొత్తం మీద కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రం ఏం చేయలేని పరిస్థితుల్లో మౌనంగానే ఉంటూ ఈ నాలుగేళ్లు గడిస్తే చాలు అని అనుకుంటున్నారట.

## సామినేని సైలెంట్ అయిపోయారే...

కాంగ్రెస్ లోనూ, వైసీపీలోనూ ఒక వెలుగు వెలిగిన మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఇప్పుడు వెదికినా కనిపించడం లేదు. రాజకీయంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో? లేక తనకు ఇక పొలిటికల్ గా కష్టమని భావిస్తున్నారో తెలియదు కానీ దూరంగా ఉన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం అంటే సామినేని ఉదయభాను అందరికీ గుర్తుకు వస్తారు. కృష్ణా జిల్లాలో కాపు సామాజికవర్గం నేతగా ఎంతో పాపులర్. వైఎస్ రాజశేఖర్ రెడ్డి భాను లో ఉన్న ఫైర్ ను చూసి టిక్కెట్ వచ్చేలా చేశారు. దీంతో ఆయన జగ్గయ్య పేట ఎమ్మెల్యే అయి కూర్చున్నారు. అప్పటి నుంచి కాంగ్రెస్, వైసీపీలో ఒకసారి ఓడినా, మరొకసారి గెలుస్తూ తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు.అయితే 2019లో గెలిచిన తర్వాత మంత్రి పదవి వస్తుందని ఆశించినా సామినేని ఉదయభాను కు జగన్ కేబినెట్ లో స్థానం దక్కలేదు. రెండుదఫాలుగా కూడా జగన్ ఆయన పక్కన పెట్టారు. తాను నమ్ముకుని వైసీపీలో ఉంటే కనీసం జగన్ తనను పట్టించుకోకపోవడంపై సామినేని ఉదయభాను కొంత రగిలిపోతూనే ఉన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత సామినేని ఉదయభానులో కొంత ఆలోచన బయలుదేరింది. వైసీపీలో ఉంటే తనకు పొలిటికల్ కెరీర్ ఉండదని భావించి జనసేన పార్టీని ఎంచుకున్నారు. జనసేనపార్టీలో చేరినప్పటికీ సామినేని ఉదయ భాను అక్కడ ఇమడ లేకపోతున్నారు. ఎందుకంటే 2024లో జగ్గయ్యపేట నియోజకవర్గంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా శ్రీరాం తాతయ్య గెలుపొందారు.శ్రీరాం తాతయ్య తన పార్టీకి సంబంధించిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతేకాదు వైసీపీ నుంచి వచ్చి జనసేనలో చేరిన వారిని కూడా పక్కన పెడుతున్నారు.2004లో జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి గెలిచిన సామినేని ఉదయ భాను 2009, 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2019 లో గెలిచినా ఫలితం లేకుండా పోయింది. ఏ పదవులు లేకుండానే ఐదేళ్లు గడిచిపోయాయి. ఇక జనసేనలో చేరిన తర్వాత కూడా సామినేని ఉదయ భాను సంతృప్తికరంగా లేరని తెలుస్తుంది. పార్టీలో చేరిన రోజు తప్పించి తర్వాత జనసేన కేంద్ర కార్యాలయానికి వచ్చిన సంఘటనలు కూడా అరుదు అని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి కాదని జనసేనకు కూడా టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదన్నది సామినేని ఉదయ భానుకు అర్థమయిందంటున్నారు.తనకు ఇక మళ్లీ వైసీపీకి వెళ్లడమే మంచిదన్న సూచనలు కార్యకర్తలు, నేతలు నుంచి అందుతున్నాయి. దీంతో ససామినేని ఉదయ భాను పునరాలోచనలో పడ్డారని చెబుతున్నారు. అయితే ఒకసారి పార్టీని వీడి వచ్చిన తర్వాత తిరిగి చేరడంపై ఆయన ఆలోచనలు సాగుతున్నాయట. ఒకవేళ తిరిగి వైసీపీలోకి వెళ్లినా గతంలో మాదిరిగా ప్రాధాన్యత లభిస్తుందన్న గ్యారంటీ లేదు. అలాగని జనసేనలో ఉంటే పూర్తిగా పొలిటికల్ కెరీర్ క్లోజ్ చేసుకున్నట్లే అవుతుంది. అందుకే ఇప్పుడు సామినేని ఉదయ భాను అడ్డరోడ్డులో అదను కోసం వేచి ఉండటం తప్ప వేరే దారిలేదంటున్నారు. మొత్తం మీద ఒక సీనియర్ నేత పార్టీ మారినా ఫలితం లేకపోవడంతో రాజకీయంగా ఇబ్బందులు పడుతున్నారు.

## సైలెంట్ గా మారిపోయిన నందిగం

మాజీ పార్లమెంటు సభ్యుడు నందిగం సురేష్ ఒక్క కేసుతో ఒక పెదవులకు తాళం వేసుకున్నట్లుంది. అధికారంలో లేనప్పుడు అంటే 2019 నుంచి 2024 వరకూ ఒక వెలుగు వెలిగిన నందిగం సురేష్ ఇప్పుడు పార్టీ నేతలకు కూడా దొరకడం లేదు. జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చినప్పుడు అలా హాజరు వేయించుకోవడం మినహా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నందిగం సురేష్ పై వరస కేసులు నమోదయ్యాయి. హత్య కేసుతో పాటు మరికొన్ని కేసులు నందిగం సురేష్ మెడకు చుట్టుకున్నాయి. దీంతో కొన్ని నెలల పాటు జైలు ఊచలను లెక్కపెట్టాల్సి వచ్చింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత నందిగం సురేష్ మాత్రం మౌనంగానే ఉంటున్నారు.రాజధాని అమరావతి ప్రాంతంలో ఉండే ఈ యువనాయకుడు తొలిసారి బాపట్ల నియోజవర్గం నుంచి పోటీ చేసి పార్లమెంటులోకి అడుగుపెట్టాడు. చిన్నవయసులో పార్లమెంటు లోకి కాలు పెట్టడం అంటే ఎవరికీ రాని ఛాన్స్ జగన్ నందిగం సురేష్ కు ఇచ్చారు. 2019 ఎన్నికలకు ముందు వరకూ నందిగం సురేష్ అంటే ఎవరో పెద్దగా తెలియదు. రాజధాని అమరావతి ప్రాంతంలో పంటపొలాలు దగ్ధం అయిన కేసులో నందిగం సురేష్ వెలుగులోకి వచ్చారు. రాజధాని ప్రాంతానికి చెందిన నందిగం సురేష్ కు జగన్ బాపట్ల పార్లమెంటు స్థానం టిక్కెట్ ఇచ్చారు. అనూహ్యంగా గెలుపొందిన సురేష్ తర్వాత పార్టీలో కీలకంగా మారాడు. చంద్రబాబుపైనా, లోకేశ్ పైనా మీడియా డిస్కషన్స్ లో విమర్శలు చేసి మరింత పాపులారిటీ సంపాదించుకున్నారు.బాపట్ల నియోజకవర్గం ఎంపీగా ఉన్న జగన్ కు అత్యంత ఇష్టమైన నేతగా ముద్రదపడ్డారు నందిగం సురేష్. చివరకు టిక్కెట్ల విషయంలో అభ్యర్థుల ప్రకటన కూడా నందిగం సురేష్ చేత జగన్ చేయించారు. జగన్ అంటే ప్రాణం ఇచ్చేందుకైనా సిద్ధమని అనేక సార్లు కామెంట్స్ చేసిన నందిగం సురేష్ మరోసారి బాపట్ల ఎంపీగా పోటీ చేసి 2024 ఎన్నికలలో దారుణ ఓటమిని చవి చూశారు. దీనికితోడు గతంలో తాను చేసిన విమర్శలతో పాటు పలు కేసుల్లో నిందితుడిగా భావించి కూటమి ప్రభుత్వం నందిగం సురేష్ ను అరెస్ట్ చేయించింది. నెలల పాటు జైల్లో ఉండటంతో నందిగంలో ఫైర్ చల్లబడిందని అంటున్నారు. నాలుగేళ్ల పాటు మౌనంగానే ఉండటం మంచిదన్న భావనలో ఉన్నారు.నందిగం సురేష్ గతంలో ఎప్పుడూ ఇలా సైలెంట్ గా లేరు. కనీసం తాను ప్రాతినిధ్యం వహించిన బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం వైపు కూడా కన్నెత్తి చూడటం లేదు. రాజధాని ప్రాంతంలో ఉన్న తన ఇంటికే ఆయన పరిమితమయ్యారు. జగన్ తాడేపల్లికి వచ్చినప్పుడు కలవడం మినహా పెద్దగా యాక్టివ్ గా లేరని, హైదరాబాద్ టు అమరావతి ఎక్కువగా తిరుగుతున్నారని అంటున్నారు. అలాగే కూటమి ప్రభుత్వంపై విమర్శల జోరు కూడా నందిగం సురేష్ తగ్గించారు. ఎందుకంటే మళ్లీ జైలు ఊచలు పిలుస్తాయేమోనన్నభయం ఆయనను వెంటాడుతుందని అంటున్నారు. అందుకే నందిగం సురేష్ లో నాటి ఫైర్ ఏదంటూ కొందరు వైసీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలకు దూరంగా ఉండటమేంటని నిలదీస్తున్నారు.

# వైజాగ్ లో గాజు వంతెన

విశాఖపట్నం పర్యాటక రంగానికి మరింత ఊతమిచ్చేలా కైలాసగిరి వద్ద దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన నిర్మాణం దాదాపు పూర్తయింది. 50 మీటర్ల పొడవుతో నిర్మితమవుతున్న ఈ కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెన పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. దీనితో పాటు జిప్-లైన్‌లు, స్కై-సైక్లింగ్ ట్రాక్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ వంతెన పూర్తయితే, ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి రికార్డును కైలాసగిరి గాజు వంతెన బద్దలు కొడుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాలను టూరిస్ట్ స్పాట్‌లుగా అభివృద్ధి చేసి ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉంది. ఈ క్రమంలోనే సముద్ర తీర ప్రాంతం వెంబడి అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఏపీలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఏంటంటే ప్రతి ఒక్కరూ ఠక్కున చెప్పేమాట .. విశాఖపట్నం. సాగర హోరు.. అలల జోరు.. ప్రకృతి అందాలతో వైజాగ్ పర్యాటకులను కట్టిపడేస్తూ ఉంటుంది. పోర్టు నుంచి మ్యూజియం వరకూ.. సింహాచలం దేవస్థానం, బీచ్‌లు, కైలాసగిరి ఇలా ఒక్కటేమిటి ఎన్నో అందాలు విశాఖ సొంతం. అలాంటి విశాఖ సిగలో మరో మణిహారం చేరనుంది.విశాఖపట్నంలో భారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెన నిర్మితమవుతోంది. నిర్మాణం కూడా దాదాపుగా పూర్తి కావొచ్చింది. విశాఖపట్నంలో పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించడంలో భాగంగా భారతదేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనను నిర్మిస్తున్నారు. 50 మీటర్ల పొడవు ఉండే ఈ గాజు వంతెనను విశాఖపట్నం కైలాసగిరి వద్ద టైటానిక్ వ్యూపాయింట్‌కు దగ్గరగా ఏర్పాటు చేస్తున్నారు. సముద్రపు అందాలు, ప్రకృతి సౌందర్యాలను ఆకాశం నుంచి వీక్షించేలా.. సాహస ప్రియులకు, ప్రకృతి ప్రేమికులకు ఈ గ్లాస్ స్కైవాక్ మరపురాని అనుభవాన్ని అందించనుంది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## మాట మీద నిలబడుతుందా?

ఇండియా - పాక్ ల మధ్య చర్చలు జరగనున్నాయి. రెండు దేశాల దేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ మధ్య చర్చలు ప్రారంభం కానున్నాయి. హాట్ లైన్ మధ్య ఇరుదేశాలకు చెందిన సైనికాధికారులు మధ్యాహ్నం పన్నెండు గంటలకు చర్చించనున్నారు. అయితే పాక్ ను ఎంత వరకూ నమ్మొచ్చన్నదే ఇప్పుడు జరుగుతున్న చర్చ. ఎందుకంటే గత కొన్ని దశాబ్దాలుగా పాక్ వంకరబుద్ధి గురించి అందరికీ తెలిసిందే. అంతర్జాతీయ సమాజం కూడా పాక్ కుటిల బుద్ధిని తెలిసి కూడా దుష్టుడికి దూరంగా ఉండాలని మౌనంగా ఉంటోంది. అయితే పాక్ తో చర్చలు అంటే శాంతి కోసమే అయినా అది ఎంత మేరకు మాట మీద నిలబడుతుందన్నది మాత్రం అనుమానమేనంటున్నారు.

**ఉగ్రవాదులను అప్పగిస్తుందా?**

ఎందుకంటే గత అనుభవాలు మనకు అనేక విషయాలు నేర్పాయి. అనేక సార్లు పాక్ దిగివచ్చినట్లు కనిపించినట్లు నటించి తిరిగి ఉగ్రవాదులతో భారత్ పై దాడులు చేయిస్తూనే ఉంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ ఈ చర్చల్లో ముఖ్యంగా ఉగ్రవాదులను తమకు అప్పగించాలన్న డిమాండ్ ను పెట్టనుంది. అయితే పాక్ మాత్రం అందుకు ఎంత మాత్రం సుముఖత వ్యక్తం చేయదన్నది అందరికీ తెలుసు. తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పాక్ వెనక్కు తగ్గింది కానీ లేకుంటే ఎవరి రాయబారాలకు తలొగ్గే ఘటం కాదన్నది కూడా అందరికీ తెలుసు. అందుకే ఉగ్రవాదులను అప్పగించాలన్న భారత్ డిమాండ్ ను మాత్రం పాక్ తలూపినట్లే ఊపి తిరిగి మామూలు పరిస్థితికి చేరుకుంటుందన్నది విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు.

**బెదిరింపులతోనే...**

యుద్ధాన్ని ఎవరూ కోరుకోరు. భారత్ కూడా యుద్ధం జరిపితే పై చేయి అవ్వొచ్చేమో కాని ఆర్థికంగా నష్టం కూడా భారత్ కు అంతే స్థాయిలో ఉంటుందన్నది ఆర్థిక నిపుణుల అంచనా. పాక్ ను బెదిరింపులతో లొంగదీసుకోవడమే మంచిదని పలువురు సూచిస్తున్నారు. అయితే బెదిరింపులకు లొంగే దేశం పాక్ కాదన్నది కూడా అందరికీ తెలుసు. యుద్ధం అనివార్యమయితే తప్ప అదిఆఖరి అస్త్రంగానే చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ దశలో పాక్ కూడా సింధూ జలాల విషయంలో తమకు అనుకూలంగా వ్యహరించాలని కోరనుంది. కానీ భారత్ మాత్రం ఇప్పటికే దానిపై పునరాలోచన చేసే ప్రసక్తి లేదని తెలిపింది. మరి నేడు జరిగే చర్చలు ఏ రకంగా ముందుకు వెళతాయన్నది మాత్రం సందేహమే అయినప్పటికీ.. యుద్ధం శాశ్వత పరిష్కారం కాదు.. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలి కనుక వాటిని కొనసాగించాల్సిందే.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!

వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియోపోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొకోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**


రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.



# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి డయాబెటిస్? సమస్య. చాలా మంది డయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్లు ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బొహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు డయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 డయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.

మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు


**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

అధిక రక్తపోటుతో అధిక ముప్పు

పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే

చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు



# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.



## నేహా మాలిక్ బ్లాక్ డ్రెస్ లో అదరగొట్టింది

# జలకాలాటలో ప్రియాంక చోప్రా



గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మరోసారి హైదరాబాద్ వచ్చింది. మహేష్ బాబు, రాజమౌళి సినిమా షూటింగ్ కోసం ఆ మధ్య హైదరాబాద్‌కి వచ్చిన ప్రియాంక చోప్రా మరోసారి షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో స్విమ్మింగ్ పూల్‌లో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ప్రియాంక చోప్రా సొంతం అంటూ అభిమానులు అంటూ ఉంటారు. ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది.

తాజాగా హైదరాబాద్‌లో స్విమ్మింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎల్లో బికినీ ధరించిన ప్రియాంక చోప్రా జల కన్య మాదిరిగా కనిపిస్తోందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన ఇండియన్ హీరోయిన్గా నిలిచిన విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియాంక చోప్రాకి 92.5 మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉంది. ఈ స్థాయి ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా అందుకు తగ్గట్లుగా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన డైలీ రొటీన్‌ను సైతం షేర్ చేస్తూ ఉంటుంది. ప్రియాంక చోప్రా తాజా ఫోటోలకు లక్షల మంది లైక్ చేశారు.బాలీవుడ్‌లో సుదీర్ఘ కాలంగా సినిమాలు చేస్తూ వస్తున్న ప్రియాంక చోప్రా హాలీవుడ్‌కి షిఫ్ట్ అయింది. అక్కడ ఇంగ్లీష్ సినిమాలు, సిరీస్‌లతో బిజీగా మారింది. ఇటీవల వచ్చిన సిటాడెల్ వెబ్ సిరీస్‌తో హాలీవుడ్‌లో ఈ అమ్మడి క్రేజ్ మరింత పెరిగింది. అందుకు తగ్గట్లుగానే ఈమె పారితోషికం పెంచింది. చాలా ఏళ్ల తర్వాత ప్రియాంక చోప్రా ఇండియన్ సినిమాలో నటించేందుకు ఓకే చెప్పింది. అది కూడా రాజమౌళి, మహేష్ బాబు సినిమా కావడం విశేషం. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా కనిపించబోతుందా అనేది క్లారిటీ రాలేదు. సినిమాలోని ముఖ్య పాత్రలో ఆమె కనిపించబోతుందని సమాచారం అందుతోంది. ఆ విషయమై ఇంకాస్త క్లారిటీ రావాల్సి ఉంది. మహేష్ బాబు, రాజమౌళి సినిమా కోసం ప్రియాంక చోప్రా అత్యధిక డేట్లు ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమాకు ఇవ్వనన్ని డేట్లను ప్రియాంక చోప్రా ఇచ్చిందట. ఆ విషయాన్ని పక్కన పెడితే క్రిష్ సిరీస్‌లో రాబోతున్న కొత్త సినిమాలో కూడా ప్రియాంక చోప్రా నటించబోతుందనే వార్తలు వస్తున్నాయి. గతంలో హృతిక్ రోషన్‌తో కలిసి ఈమె నటించింది. మరోసారి ఈమె నటించేందుకు రెడీ అవుతోంది. క్రిష్ ఫ్రాంచైజీ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాలో ప్రియాంక చోప్రా కూడా ఉంటే కచ్చితంగా అంతర్జాతీయ స్థాయిలో సినిమాకు మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే మేకర్స్ ఈ నిర్ణయాన్ని తీసుకుని ఉంటారని అంటున్నారు. క్రిష్ లో ప్రియాంక చోప్రా నటించే విషయమై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## జాక్‌లో వైష్ణవి చైతన్య: ఎ రొమాన్స్ దట్ విల్ లీవ్ యు బ్రీత్‌లెస్

# 'బలగం' వేణు 'ఎల్లమ్మ' కోసం వెన్నెలని దించేస్తున్నారా?



ఇంటిపెద్ద మరణం చుట్టూ అల్లుకున్నకథతో కమెడియన్ వేణు చేసిన మ్యాజిక్ ఇంతా అంతా కాదు. తొలి సారి దర్శకుడిగా మారి వేణు తెరకెక్కించి ప్రియదర్శ ప్రధాన పాత్రలో రూపొందించిన మూవీ %-%బలగం%-%. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ప్రొడక్షన్‌లో చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలు లేకుండా నిర్మించిన ఈ సినిమా సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకులని సైతం మెప్పించి అందరిచేత కంటనీరు పెట్టించింది. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ సినిమా దర్శకుడిగా వేణుకు మంచి గుర్తింపుని తెచ్చి పెట్టింది. %-%బలగం%-% లాంటి ఎమోషనల్ డ్రామా తరువాత వేణు ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తాడా? అని అంతా ఎదురు చూస్తున్న వేళ మళ్లీ ఓ మట్టికథతో ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరచడానికి రెడీ అవుతున్నాడు వేణు. తను డైరెక్ట్ చేస్తున్న తాజా మూవీ %-%ఎల్లమ్మ%-%. ముందు నానిని ఈ ప్రాజెక్ట్ కోసం అనుకున్నారు కానీ కుదరకపోవడంతో ఆ స్థానంలో నితిన్‌ని ఫైనల్ చేసుకున్నారు. దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ఎమోషనల్ డ్రామాని నిర్మించబోతున్నారు. హీరో నితిన్ మునుపెన్నడూ కనిపించని సరికొత్త పాత్రలో నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గని స్థాయిలో దర్శకుడు వేణు ఈ సినిమాని డిజైన్ చేస్తున్నాడు. ఇప్పటికే రంగస్థల కళాకారుల్ని ఎంపిక చేసుకున్న వేణు ఇందులో హీరోయిన్‌గా సాయి పల్లవిని అనుకున్నారట. అయితే ఫైనల్‌గా కీర్తి సురేష్ ని ఎంపిక చేసుకున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. నటనకు ఆస్కారం ఉన్న క్యారెక్టర్ కావడం, మహానటి, దసరా సినిమాల్లో కీర్తి సురేష్ నటించిన తీరుకు ముగ్దుడైన వేణు తననే ఫైనల్ చేసుకున్నట్టుగా తెలుస్తోంది.ఇటీవలే కీర్తిసురేష్‌కు వేణు కథ వినిపించాడట. తన పాత్ర, దానికున్న ప్రాధాన్యత నచ్చడంతో కీర్తి సురేష్ - ఎల్లమ్మ-లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇంతకు ముందు నితిన్, కీర్తి సురేష్ కలిసి -రంగ్ దే- మూవీలో తొలిసారి నటించారు. -ఎల్లమ్మ- వీరిద్దరి కలయికలో రెండవ సినిమా కాబోతోంది. వర్? షాప్‌లు నిర్వహించి ఈ ఏడాది చివరలో షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారట